వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

ఆదివారం 28 జనవరి 2024



చంద్రబాబుకు పుష్ప గుచ్ఛం ఇస్తున్న రాంప్రసాద్‌రెడ్డి



చంద్రబాబు సభకు భారీ ర్యాలీగా తరలి వెళ్తున్న రాంప్రసాద్‌రెడ్డి

# పీలేరు రా... కదలిరా సభ గ్రాండ్ సక్సెస్

## టిడిపి జిల్లా అధ్యక్షుడు జగన్‌మోహన్‌రాజు





రాజంపేట అర్బన్, జనవరి 27 ప్రభాతవార్త

రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని పీలేరులో శనివారం జరిగిన తెలుగుదేశంపార్టీ రా.. కదలిరా... సభ గ్రాండ్ సక్సెస్ అయ్యిందని జిల్లా అధ్యక్షులు చమర్తి జగన్‌మోహన్‌రాజు పేర్కొన్నారు. చంద్రబాబు బహిరంగసభకు జనం పోటెత్తారని పేర్కొన్నారు. పీలేరు సభ చూస్తే రాష్ట్రంలో జగన్ పాలన పట్ల ప్రజావ్యతిరేకత ఏ స్థాయిలో ఉందో స్పష్టంగా తెలుస్తోందన్నారు. ప్రజాకంటకులుగా మారిన వైకాపా నేతలు అడుగడుగునా తెలుగుదేశం సభలను ప్రధానంగా చంద్రబాబు సభలను అడ్డుకుంటూ పార్టీ శ్రేణులు రాకుండా బెదిరించడం, అక్రమ కేసులు నమోదు చేసినా ఏ మాత్రం బెదరకుండా చరిత్రలో నిలిచేలా పీలేరు సభను జనం విజయవంతం చేశారని పేర్కొన్నారు. ముఖ్యంగా యువత పెద్ద ఎత్తున హాజరు కావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ప్రజావ్యతిరేక పాలనతో జనం విసుగెత్తారని సిఎం అవినీతి గురించి మాట్లాడితే హర్షధ్వానాలు చేస్తున్నారని, సమాజంలో మార్పుకు ఇదే సంకేతమని పేర్కొన్నారు. జగన్ అరాచకపాలనకు కౌంట్‌డౌన్ ప్రారంభమైందని పేర్కొన్నారు. పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని రాజంపేట, రాయచోటి, పీలేరు, మదనపల్లె, తంబళ్లపల్లె, పుంగనూరు నియోజకవర్గాల నుంచి అధినేత సభకు తరలివచ్చి విజయవంతం చేసినా ఆయా నియోజక వర్గాల విద్యార్థులకు, పార్టీ నాయకులకు, కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. పీలేరు సభ స్ఫూర్తిగా నిలిచిందని పేర్కొన్నారు. చంద్రబాబు ఇచ్చిన పిలుపు మేరకు రా.. కదలిరా అంటూ పోటెత్తారని అన్నారు.

# రాబోవు రోజుల్లో నగరవనం సుందరంగా అభివృద్ధి

## ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి, ఇన్‌చార్జి కలెక్టర్ ఫర్మాన్ అహమ్మద్ ఖాన్





రాయచోటి, జనవరి 27, ప్రభాత వార్త :

రాయచోటి పట్టణ ప్రాంత ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించేందుకు నిర్మించే నగరవనాన్ని రాబోయే రెండు మూడు సంవత్సరాలలో అత్యంత సుందరంగా తీర్చిదిద్దడం జరుగుతుందని శాసనసభ వ్యవహారాల సమన్వయకర్త, ప్రభుత్వ విప్, రాయచోటి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం గాలివీడు రోడ్డు అబ్బవరం నందు నిర్మించిన నగరవనంలో మాండవ్య ఏకో ఫార్కును ఇన్‌చార్జి కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్నమయ్య నూతన జిల్లాలో ఫారెస్ట్, ఐసిఐసిఐ వారు ప్రతితి ఒక్కరి సహకారంతో నగరవణాన్ని అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. దాదాపు 76 ఎకరాలలో నిర్మించే నగరవణాన్ని మూడు కోట్ల రూపాయాలతో అత్యంత సుందరంగా తీర్చి దిద్దడం జరుగుతుందన్నారు. అలాగే దగ్గరలో ఉన్న కంచాలమ్మ గండిలో బోటింగ్ ఏర్పాటు, ఫెన్సింగ్, వాకింగ్ ట్రాక్, సైక్లింగ్, రాశివనము, నక్షత్ర వనము, చిల్డ్రన్స్ ప్లే గ్రౌండ్ మరింత అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. వెలిగల్లు ప్రాజెక్టు నుంచి వాటర్ కనెక్షన్ తీసుకుని ఈ ప్రాంతమంతా పచ్చదనం వెల్లి విరిసేలా మొక్కలు పెంచడం జరుగుతుం దన్నారు. రాత్రి సమయాల్లో లైటింగ్ ఏర్పాటు చేయడం, మరుగుదొడ్లు నిర్మిం చడం జరుగుతుందన్నారు. ఇన్‌చార్జి కలెక్టర్ మాట్లాడుతూ అందరి సహకారంతో జిల్లాలో నగరవనం త్వరితగతిన అభివృద్ధి చేయడం ఎంతో గర్వించదగ్గ విషయ మన్నారు. పండుగ దినాలలో, విద్యార్థులకు సెలవు దినాలలో ప్రతి ఒక్కరు ఇక్కడి కి వచ్చి ఆహ్లాదకరమైన వాతావరణంలో గడపవచ్చునన్నారు. రాబోయే రోజులలో నగరవనం రూపురేఖలు మార్చేందుకు ప్రజలు, దాతలు ప్రతి ఒక్కరు పూర్తి సహా య సహకారాలు అందించాలన్నారు. ఈ సందర్భంగా ఐసిఐసిఐ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే, ఇన్‌చార్జి కలెక్టర్ పలువురితో కలిసి మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఎండి ఏపిఎస్డిపి మధుసూధన్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష, అడిషనల్ పీసీసీఎఫ్ డికే సింగ్, సిసిఎఫ్ నాగేశ్వరరావు, ఐసి ఐసిఐ డెవలప్‌మెంట్ ఆఫీసర్ రాజేశ్వరి, మున్సిపల్ కమీషనర్ గంగా ప్రసాద్, కమ్యూనిటీ ఫెసిలిటేటర్ అనుష, డివిజనల్ ఫారెస్టు ఆఫీసర్ నాగమనీశ్వరి, ఫారెస్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యాభివృద్ధికి అధిక నిధులు ఖర్చు చేస్తున్న ప్రభుత్వం : ఆకేపాటి

## విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలి : ఇన్‌చార్జి కలెక్టర్



వీరబల్లి, జనవరి 27, ప్రభాత వార్త :

విద్యార్థులు బాగా చదివి ఉన్న స్థాయికి ఎదగాలని ఇన్‌చార్జి కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్ పేర్కొన్నారు. శనివారం వీరబల్లి మండలం ఉప్పరపల్లి గ్రామం లోని జిల్లా పరిషత్ హైస్కూల్ నందు ఏర్పాటు చేసిన లైబ్రరీని జడ్పీ చైర్మన్ ఆకేపాటి అమరనాథరెడ్డితో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని ఎంచుకొని లక్ష్యసాధన దిశగా ముందుకెళ్లాలన్నారు. తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చే విధంగా చదివి మంచి మార్కులు సాధించా లన్నారు. వంగి మళ్ల గ్రామంలో ఆమూరివాండ్లపల్లె కిరణ్ సహకారంతో జిల్లా పరిషత్ హైస్కూల్ నందు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ పేరుతో లైబ్రరీని నిర్మించడం జరిగిందని, ప్రతి విద్యార్థి లైబ్రరీలో మంచి పుస్తకాలు చదువుకొని విజ్ఞానాన్ని పెంపొందించు కోవాలన్నారు. అనంతరం జడ్పీ చైర్మన్ ఆకేపాటి అమర నాథరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధికి అధిక నిధులు ఖర్చు చేస్తుం దన్నారు. విద్యార్థులు బాగా చదివి ఉద్యోగాలు సాధించాలన్నారు. దివంగత నేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పేద విద్యార్థుల చదువుకు ఫీజు రియంబర్స్‌మెంట్ పథకాన్ని నేడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేద విద్యార్థుల సంక్షేమానికి విద్యాదీవెన, వసతి దీవెన, ఫీజు రియంబర్స్‌మెంట్ పథకాలను అమలు చేయడం జరుగుతుం దన్నారు. నాడు - నేడు కార్యక్రమం ద్వారా కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. ఉప్పరపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్ నందు ఆమూరి వాండ్ల కిరణ్ సహకారంతో లైబ్రరీ ఏర్పాటు చేసుకోవ డం ఎంతో శుభ పరిణామమన్నారు. ఉప్పరపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్ కు ప్రహరీ గోడ, వాటర్ ప్లాంట్ నిర్మాణానికి చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ రాజేంద్రనాథ్‌రెడ్డి, తహాశీ ల్దార్ మహేశ్వర్ రెడ్డి, ప్రధానో పాధ్యాయులు చంద్రశేఖర్, సర్పంచ్ సరస్వతమ్మ, విద్యార్థులు పాల్గొన్నారు.

# వచ్చేది తెదేపా, జనసేన ప్రభుత్వమే

## పీలేరు సభలో మాజీ సీఎం చంద్రబాబునాయుడు





పీలేరు, కడప ప్రభాతవార్త బ్యూరో

వైసీపీ పని అయిపోయిందని, త్వరలో జరగబోవు కురుక్షేత్రయుద్ధంలో తెదేపా, జనసేన పార్టీల గెలుపు తథ్యం అని మాజీ సీఎం చంద్రబాబునాయుడు ఆశాభావం వ్యక్తం చేశారు. అన్నమయ్య జిల్లా పీలేరులో శనివారం నిర్వహించిన రా.. కదలిరా,, బహిరంగ సభలో చంద్రబాబు మాట్లాడుతూ ఎన్నికలు తరువాత వైసీపీ జెండా పీకేయడం ఖాయమన్నారు. రాయలసీమలో తాగునీటి ప్రాజెక్టులకు తెదేపా పెద్ద పీఠ వేస్తుందని , జగన్ వచ్చాక ఒక్క ప్రాజెక్టు కూడా నిర్మించలేదని ఆరోపించారు. దేశం హయాంలోనే నీటిపారుదల రంగానికి రూ.1250కోట్లు ఖర్చు చేశామని, జగన్ ఎంత ఖర్చు చేశారో చెప్పాలని, ప్రశ్నించారు. గోదావరి నీటిని రాయల సీమకు తరలిస్తే వెనుకబడ్డ సీమ రతనాలసీమ అవుతుందన్నారు. ఈ ప్రాంతంలో టమోటా, పండ్లతోటలను విస్తారంగా సాగుచేస్తారని ఈపంటలకు గిట్టుబాటు ధర కల్పించడంతో పాటు శీతల గిడ్డంగులు నిర్మించి అన్నదాలను ఆదుకుంటామన్నారు. రాజంపేటలో అన్నమయ్య ప్రాజెక్టు కొట్టుకుపోయి40 మంది చనిపోవడంతో పాటు 450 ఇళ్లు కొట్టుకుపోతే ఇప్పటి వరకు బాధితులకు నష్టపరిహారం ఇవ్వలేదని కనీసం ఇల్లు కూడా కట్టించలేదని బాబు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాజెక్టు గేటుకు గ్రీసు వేయలేని సీఎం మూడు రాజధానులు ఎలా కడుతారని నిలదీశారు. వైసీపీ పాలనలో నిత్యావసరాలధరలతో పాటు , పెట్రోలు, డీజిల్, విద్యుత్ బిల్లులు 5 రెట్లు పెంచి ప్రజల నడ్డి విరాచరని విమర్శించారు. మద్యపాన నిషేదం అని చెప్పి అదే మద్యం తాకట్టు పెడ్డి రూ.36వేల కోట్లు అప్పు తెచ్చారని ఆరోపించారు. నాశిరకం మద్యం విక్రయించి మద్యం సేవించే వారి ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని అన్నారు. డ్వాక్రా సంఘాలను తామే ఏర్పాటు చేశామని, మళ్లీ అధికారంలోకి వస్తే ఈసంఘాలను బలోపేతం చేస్తామని హామీ ఇచ్చారు.

ప్రతి ఇంటికి మూడు గ్యాస్ సిలిండర్‌లు ఉచితంగా ఇవ్వడంతో పాటు మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని భరోసా ఇచ్చారు. ఈ ప్రభుత్వాన్ని సాగనంపేందుకు మరికొద్ది రోజులు యువత ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ వైఫల్యాలను తెలియజెప్పాలని సూచించారు. తెదేపా అధికారంలోకి వస్తే 20లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని, ఉద్యోగం వచ్చే వరకు రూ.3వేలు నిరుద్యోగ భతి కల్పిస్తామని హామీ ఇచ్చారు. జగన్ వలంటీరు ఉద్యోగాలు ఇస్తే తాను ఐటీ ఉద్యోగాలు కల్పించామని జాబ్ క్యాలెండర్ కూడా ప్రకటిస్తామని పునరుద్ఘాటించారు. ఈప్రభుత్వంలో సామాజిక న్యాయం, కరువైందని, వెనుకబడిన వర్గాల అభ్యున్నతిని విస్మరించిందని తెలిపారు. బీసీలు తెదేపాకు కంచుకోట అని వారిని అన్ని విధాల అభివద్ధి చేసే బాధ్యత తాము తీసుకుంటామన్నారు. ముస్లిం మైనారిటీలకు ఫైనాన్సు కార్పోరేషన్ ఏర్పాటుచేస్తామని విదేశీవిద్యకు కూడా అవకాశం కల్పిస్తామన్నారు. జగన్ వచ్చాక అన్నా క్యాంటీన్,మరికొన్ని పథ కాలు రద్దుచేశారని వాటిన్నంటిని పునరుద్దరిస్తామన్నారు. మంత్రుల దోపడికి అడ్డు అదుపు లేకుండా పోయిందని, ముఖ్యంగా మంత్రి పెద్దిరెడ్డి బక్కాసురుడుగా వ్యవహరిస్తున్నారని చంద్రబాబు మండిపడ్డారు. ఆయన అన్నం తినడం లేదని,ఇసుకతో టిఫెన్, మైనింగ్‌తో లంచ్, రాత్రి డిన్నర్ ఇరిగేషన్ ప్రాజెక్టులతో చేస్తున్నారని ఎద్దేవా చేశారు. కుమారుడు ఎంపీ ఎమ్మెల్యే అయిన తమ్ముడు బందిపోటులుగా మారి భూములను ఆక్రమించు కోవడంతో పాటు ఎర్రచందనం అక్రమ రవాణాకు పాల్పడు తున్నారని తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. మరో టూరిజం మంత్రి రోజా నామినేటెడ్ పదవులను కార్యకర్తలకు అమ్ముకుంటుందని ఆరోపించారు. ఇలాంటి వారు మనకు అవసరమా అని అన్నారు. తన వల్లే పెద్దిరెడ్డి ఎమ్మెల్యేగా గెలుపొందారని, ఈసారి పుంగనూరులో ఎలా గెలుస్తాడో చూస్తానని హెచ్చరించారు. పెద్దిరెడ్డి కుటుంబం దోపిడీ పై ప్రశ్నించినందుకు తమ కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయించారని 600 మంది జైలుపాలైయ్యారని, వీరిలో విద్యార్థులు కూడా ఉన్నారని తెలిపారు. గన్ మెన్ సౌకర్యం లేకుండా పెద్దిరెడ్డి బయటకు రాలేడని, అధికారానికి దూరమైన తరువాత అతనిని శిక్షిస్తామని అన్నారు. తాము అధికారంలోకి వచ్చాక పీలేరు, మదనపల్లె, పుంగనూరు, తంబళ్లపల్లె నియోజకవర్గాలతో కొత్త జిల్లా ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. సీమలో విస్తారంగా సాగుచేస్తున్న పండ్ల తోటలకు ప్రపంచ మార్కెట్‌లో గుర్తింపు తెప్పించి హార్టికల్చర్ హబ్‌గా మారుస్తా మని ప్రక టించారు. కార్యక్రమంలో తెదేపా నేతలు మండిపల్లె రాం ప్రసాద్‌రెడ్డి, అధ్య క్షులు జగన్‌మోహన్‌రాజు, లక్ష్మీప్రసాద్‌రెడ్డి, కుప్పం రవిచంద్రారెడ్డి, వాసు నూరి చంద్ర శేఖర్, రమేష్‌కుమార్‌రెడ్డి, పీలేరు ఎమ్మెల్యే అభ్యర్థి నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి నర సింహరాజు, రాజంపేట పార్ల మెంటు పరిధిలోని ఏడు నియోజక వర్గాల ప్రజా ప్రతినిధులు, అన్ని మండలాల తెదేపా, జనసేన పార్టీల ఇన్‌చార్జిలు, నాయకులు, కార్యకర్తలు సహకారంతో అత్యధిక సంఖ్యలో ప్రజలు తరలి వచ్చి రా.. కదలి రా.. సభను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి తెదేపా జాతీయనేత నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి కతజ్ఞతలు తెలిపారు.

### మదనపల్లె కేంద్రంగా కొత్త జిల్లా ఏర్పాటు చేస్తాం

### అన్నమయ్య ప్రాజెక్టును ఇంకెప్పుడు నిర్మిస్తారు

### మంత్రి పెద్దిరెడ్డి తిన్నదంతా కక్కిస్తా

# వైఎస్ఆర్ ఆసరా పొదుపు సంఘాలకు బాసట





చిన్నమండెం, జనవరి 27(ప్రభాతవార్త):

వైఎస్ఆర్ ఆసరా పొదుపు సంఘాలకు బాసటగా నిలుస్తోందని వైఎస్ఆర్‌సీపీ అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. శనివారం చిన్నమండెంలో జరిగిన మండల వైఎస్ఆర్ ఆసరా నాల్గవ విడత సదస్సు కార్యక్రమంలో జెడ్పీ మాజీ వైస్‌చైర్మన్ దేవనాథరెడ్డితో కలిసి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ జగనన్న పాదయాత్రలో అక్కచెల్లెమ్మలకు ఇచ్చిన హామీలను నెరవేర్చుతున్నారన్నారు. వైఎస్ఆర్ ఆసరా ద్వారా రాయచోటి నియోజకవర్గంలో నాలుగు విడతల్లో రూ.108,97,16,863 మాఫీ అయిందన్నారు. చిన్నమండెం మండలంలో వైఎస్ఆర్ నాల్గవ విడత కింద 524 సంఘాలకు రూ.3.76 కోట్లు లబ్ది చేకూరిందన్నారు. నాలుగు విడతల ద్వారా చిన్నమండెం మండలంలోనే సుమారు రూ.15 కోట్లకు పైగా లబ్ది జరిగిందన్నారు. చంద్రబాబు పదిహేనేళ్ల పాలనలో చెప్పుకునేందుకు శాశ్వత అభివృద్ధి పథకం ఒక్కటైనా ఉందా అని ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి ప్రశ్నించారు. జగన్ వైపు ధర్మం, న్యాయం ఉన్నాయని సీఎం జగన్‌కు ప్రజలందరూ అండగా నిలవాలన్నారు. వైఎస్ జగన్ ఎన్నికలలో ఇచ్చిన హామీలను నాలుగేళ్ల పాలనా కాలంలో 99 శాతం నెరవేర్చి మాట మీద నిలబడే వ్యక్తిగా పేరొందారన్నారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో ఎన్నికల మ్యానిఫెస్టోను ఆన్‌లైన్‌లో లేకుండా చేసిన చరిత్ర వారదన్నారు. డ్వాక్రా మహిళలను, రైతులను అన్ని వర్గాల ప్రజలను నిలువునా మోసం చేశారన్నారు. జగన్ పాలనలో పేదరికం తగ్గిందన్నారు. డ్వాక్రా సంఘాల బలోపేతానికి సీఎం జగన్ కృషి చేస్తున్నారన్నారు. చంద్రబాబు హయాంలో డ్వాక్రా సంఘాలు ఏ, బీ గ్రేడులు 19 శాతం మాత్రమే ఉన్నాయని, జగన్ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల వల్ల డ్వాక్రా సంఘాల ఏ, బీ గ్రేడులు 90 శాతానికి పైగా చేరాయన్నారు. రూ.5 లక్షల ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.25 లక్షలకు పెంచడం ఒక రికార్డు అని అన్నారు. మీ బిడ్డగా, తమ్ముడిగా, అన్నగా, ఒకసేవకుడిగా కుటుంబసభ్యుడి వలే తోడుంటానని శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. ఊపిరి ఉన్నంత వరకు ప్రజాసేవకే తన జీవితం అంకితమని ఆయన పేర్కొన్నారు. అనంతరం జెడ్పీ మాజీ వైస్‌చైర్మన్ దేవనాథరెడ్డి మాట్లాడుతూ సీఎం జగన్ పాలన జనరంజకంగా సాగుతోందన్నారు. సీఎం జగన్, ఎంపీ మిథున్, ఎమ్మెల్యే శ్రీకాంత్‌లను మరోసారి ప్రజలు ఆశీర్వదించాలని కోరారు.

### మెగాచెక్ అందజేత

వైఎస్ఆర్ ఆసరా నాల్గో విడతలో చిన్నమండెం మండలంలోని 524 సంఘాలకు రూ.3.76 కోట్లు విలువ చేసే మెగా చెక్‌ను ప్రజాప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి, దేవనాథరెడ్డిలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షుడు గోవర్ధన్‌రెడ్డి, వైసీపీ నాయకులు బాబురెడ్డి, నిరంజన్‌రెడ్డి, ఎంపీడీఓ దివ్య, ఏసీ శ్రీనివాసులురెడ్డి, ఏపీఎం రెడ్డమ్మ, వైస్ ఎంపీపీ ఏజాస్ ఆలీ ఖాన్, ఎంపీటీసీలు రమేష్, శ్యామ్, వెంకటప్పనాయుడు, రమణ, గంగు లయ్య, రెడ్డప్ప, కోఆప్షన్ నెంబర్ గౌస్‌సాబ్, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ రమణ, సర్పంచులు ముసల్‌రెడ్డి, నజీర్‌అహ్మద్, లోకేశ్వరరెడ్డి, సుధాకర్, బురాన్‌ఖాన్, సిబకతుల్లా ఖాన్, అజ్రు, అన్వర్, మాజీ సర్పంచ్ అమ్మాజీ, వైసీపీ నాయకులు గురివిరెడ్డి, ప్రతాప్‌రెడ్డి, మహమ్మద్‌షరీఫ్, సాయిపీర్, ఫయాజ్, విశ్వనాథరెడ్డి, నరేష్ నాయుడు, ఖదీర్, సజాద్, జహీర్, జయశంకర్‌రెడ్డి, రెడ్డిబాబు, చంద్రపాల్, యహియాఖాన్, చంద్రరెడ్డి, రామాంజులురెడ్డి, రమణ, శేషారెడ్డి, శివారెడ్డి, రామచంద్రారెడ్డి, డ్వాక్రా మహిళలు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

నకిలీ పోలీసు అరెస్ట్ ....2లో

ఎమ్మెల్యే 4 సెంట్ల స్థలం వితరణ ...2లో

పెండింగ్ బకాయిలు చెల్లించండి ...2లో

జగన్‌కు తగిన బుద్ధి చెప్పాలి ...2లో

## స్మశాన వాటిక స్థలాన్ని చలమారెడ్డిపల్లె గ్రామ ప్రజలకే కేటాయించాలి



కడప వైద్యవిభాగం, జనవరి 27, ప్రభాతవార్త

కడప నగరం రెండో డివిజన్ పరిధిలో ఉన్న చలమారెడ్డిపల్లె స్మశాన వాటిక స్థలాన్ని సర్వే చేసి వాటి చుట్టూ కాంపౌండ్ నిర్మించాలని గ్రామస్థులు బత్తల శ్రీనివాసులు, శివ, రవి, నంద్యాల నాగ సుబ్బన్న, దేరంగుల ఎర్రన్న, రమణయ్య నాయుడు తదితరులు తెలిపారు. స్థలం తమ గ్రామానికి చెందుతుందని తమకు కేటాయించాలని గ్రామస్థులు వంద మందికి పైగా నిరసన చేపట్టారు. తమకు కేటాయించిన స్మశాన వాటిక స్థలంలోనే ఎస్సీ, ఎస్టీలకు కూడా 50 సెంట్లు కేటాయించాలని ప్రభుత్వం చెప్పడం సమంజసంగా లేదన్నారు. గత 130 సంవత్సరాల నఉంచి మా తాత ముత్తాల కాలం నుంచి మా చలమారెడ్డిపల్లె గ్రామస్థులకు ఆ స్మశాన వాటిక దిక్కని కావునా తమకు దక్కాలన్నారు. 4.75 ఎకరాలు స్మశానానికి భూమి ఉందని తమ పూర్వీకుల నుంచి తమ పెద్దలు చెప్పడం జరిగిందన్నారు. అయితే ప్రభుత్వం 3.77 ఎకరాలు చలమారెడ్డిపల్లె స్మశాన వాటికకు కేటాయించినట్లు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. మాచుపల్లి రోడ్డు నుంచి స్మశాన వాటికకు వెళ్లడానికి దారి 30 అడుగుల చొప్పున వెడల్పు ఉండేదని ఆ రోడ్డు స్థలం కూడా కబ్జా చేశారని ఇప్పుడు రోడ్డు కేవలం 16 అడుగులు మాత్రమే ఉందని ఈ విధంగా స్మశాన వాటికకు వెళ్లే దారి రోడ్డు స్థలం రోజు రోజుకు కబ్జాకు గురవుతోందని తక్షణమే తమకు రావాల్సిన మొత్తం స్థలాన్ని కేటాయించాలని డిమాండ్ చేశారు.

## అమృతనగర్ స్థలాలకు మౌలిక వసతులు కల్పించాలి

**– సీపీఎం ఆధ్వర్యంలో 3వ రోజు రిలే దీక్షలు**

ప్రొద్దుటూరు క్రైం, జనవరి 27, ప్రభాతవార్త

ప్రొద్దుటూరు తహసీల్దారు కార్యాలయం వద్ద శనివారం అమృత నగర్ స్థలాలకు మౌలిక వసతులు, స్థలాలు అమ్ముతున్న వారిపై చర్యలు తీసుకోవాలని సీపీఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. మూడో రోజుకు చేరుకున్న ఈ దీక్షలను ఉద్దేశించి సీపీఎం కార్యదర్శి సత్యనారాయణ మాట్లాడుతూ 2008లో రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు స్థలాలు ఇచ్చారు. 2018లో 600 మంది పేదలకు స్థలాలు ఇచ్చారు. కానీ అక్కడ మౌలిక వసతులు కల్పిం చడంలో ఘోరంగా అధికారులు, ప్రభుత్వాలు, రాజకీయ నాయకులు విఫల మయ్యారన్నారు. పేదలందరికీ అమృత్‌నగర్‌లో స్థలాలు ఇచ్చారు. దాదాపు 2300 మంది ఉన్నారు. స్థలాలు ఇచ్చి కరెంటు, మంచినీరు, రోడ్లు, హౌసింగ్ లోన్లు ఇవ్వడంలో ఆ పేదలను పట్టించుకోవడం లేదన్నారు. మౌలిక వసతులు లేకపోవడంతో వేరే వారికి డబ్బులు తీసుకొని అప్పచెబుతున్నారు. పేదవాడు అధికారులను నిలదీస్తే నీకిచ్చి 12 సంవత్సరాలైంది ఎందుకు నువ్వు ఇల్లు కట్టుకో లేదని బెదిరిస్తున్నారన్నారు. మౌలిక వసతులు లేకుండా ఎలా ఇళ్లు నిర్మించుకోవాలో చెప్పాలని ఆయన ప్రశ్నించారు. ఇప్పటికైనా అమృత్‌నగర్‌లో మౌలిక వసతులు కల్పించి ప్రజలు ఇల్లు నిర్మించుకునేలా అధికారులు చర్యలు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో రాముడు, మధుసూదన్‌రెడ్డి, బాబు, శారదా, రాములమ్మ, రఫీ, ఫాతిమా, హసీనా, లత, శేఖర్, చెన్నారెడ్డి, భాను, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే 4సెంట్ల స్థలం వితరణ

ప్రొద్దుటూరు, జనవరి 27, ప్రభాతవార్త



ప్రొద్దుటూరు మా ఎలక్ట్రిషియన్ అసోసియేషన్ కార్యాలయ భవణ నిర్మాణానికి ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి చేతులమీదుగా 20లక్షలు విలువజేసే 4సెంట్ల స్థలం అందజేసి మరోసారి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. శని వారం స్థానిక దువ్వూరు రోడ్డులో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రొద్దుటూరు మా ఎలక్ట్రీషియన్ అసోసియేషన్ వారు యూనియన్ తరపున భవన నిర్మాణానికి తనను సహాయం కోరగా వారికి 20లక్షల విలువజేసే 4సెంట్ల స్థలం పట్టా భూమి కొనుగోలు చేసి ఇచ్చామని, వారు నిర్మాణం మొదలుపెడితే మరింత సహకిస్తానని, 2024–29 కాలంలో వారి సంక్షేమం, అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని వివరించారు. పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల గురించి, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల లబ్దిని ఆయన చేసిన పలు సేవా కార్యక్రమాల గురించి వివరించారు. ఈ సందర్భంగా ఇటీవల తల్లిదం డ్రులను కోల్పోయిన ఎలక్ట్రీషియన్ అసోసియుషన్ సభ్యుడు డ్రెస్సింగ్ కాలనీకి చెందిన బోడుగుల వెంకటసుబ్బయ్య పిల్లలు తేజస్విని చదువు, సంరక్షణ, వివాహ బాధ్యతలు తానే భరించి ఒక తండ్రి ప్రేమను అందిస్తానని భరోసా నిచ్చారు. వారి సహాయం కోసం ఎంపీపీ శేఖర్‌యాదవ్ 25000, వైసిపి రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, పోరెడ్డి సుజాత ఫౌండేషన్ తరపున 50,000 రూపాయల సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఎలక్ట్రీ షియన్ అసోసియేషన్ సభ్యులు ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో గోపవరం సర్పంచ్ మోష, టిడిపి బోర్డు మాజీ మెంబర్ మారుతీప్రసాద్, వైసిపి కౌన్సిలర్లు, నాయకులు, ప్రొద్దుటూరు ఎలక్ట్రీషియన్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## జగన్‌కు తగిన బుద్ధి చెప్పాలి

**మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి**



ప్రొద్దుటూరు, జనవరి 27, ప్రభాతవార్త

రాష్ట్రంలోని పేద ప్రజలకు అన్యాయం చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి రాబోయే సార్వత్రిక ఎన్నికలలో ఓడించి తగిన బుద్ధి చెప్పాలని మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరద రాజులరెడ్డి పిలుపునిచ్చారు. ప్రొద్దుటూరు మండల పరిధిలోని సోములవారిపల్లె పంచాయతీ ఈశ్వర్‌రెడ్డి నగర్‌లో నిర్వహించిన బాబుష్యూరిటి భవిశ్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సంధర్భంగా తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల ముందస్తు మేనిఫెస్టోని ఇంటింటా తిరిగి ప్రచారం చేశారు. కార్యక్రమంలో టిడిపి యువ నాయకులు నంద్యాల కొండారెడ్డి, కడప పార్లమెంట్ సెక్రటరీ సిద్ధారెడ్డి నాగ మునిరెడ్డి, పట్టణ మాజీ అధ్యక్షులు ఘంటసాల వెంకటేశ్వర్లు, స్థానిక నాయకులు మాజీ సర్పంచ్ సాంబశివుడు, మాజీ ఎంపీటీసీలు శామీర్, లావణ్య, నాయకులు గంగాధర్, చక్రధర్, పల్లేటి రాముడు, ప్రసాద్, అమ్మనమ్మ, స్టోర్ తులసమ్మ, హనుమంతురెడ్డి, రామ చంద్రారెడ్డి పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో కార్యకర్త మృతి

కలికిరి, జనవరి 27, ప్రభాతవార్త

కలికిరి–కలకడ రోడ్డు మార్గంలోని గుంటివీరన్నపల్లె సమీపంలో శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో రామాం జులు(22) మృతి చెందగా మరో యువకుడు గణేష్‌కు తీవ్ర రక్త గాయాలయ్యాయి. ఏఎస్సై మధుసూదనాచారి కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. గాలివీడు మండలానికి చెందిన గణేష్, రామాంజులు పీలేరు లో జరిగిన ఓ కార్యక్రమానికి తమ ద్విచక్ర వాహనంలో వచ్చి తిరిగి తమ గ్రామానికి వెళ్తుండగా కలకడ వైపు నుంచి ఎదురుగా వచ్చిన ట్యాంకర్‌ను ఢీకొట్టడంతో యువకులు ఇద్దరికి బలమైన రక్తగాయాలయ్యాయి. వారిని స్థానికులు పీలేరు ఆసుపత్రికి తరలిస్తుండగా రామాంజులు మృతి చెందాడు. గణేష్‌ను తిరుపతికి తరలించారు.

## ప్రతి మనిషి మానవత్వాన్ని చాటుకోవాలి

**ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి**



ప్రొద్దుటూరు అర్బన్, జనవరి 27, ప్రభాతవార్త

మానవత్వాన్ని చాటుకొనప్పుడే రాజయోగం పొందుతారని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి తెలిపారు. శనివారం స్థానిక యర్రగుంట్ల రోడుడ్డలోని కేఎంహెచ్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహిస్తున్న ఓం శాంతి మోడంపల్లె శాఖ వారి రూబి జుబ్లి ఉత్సవాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజయోగ మార్గాన్ని ప్రతి ఒక్కరు ఆచరించాలని ఓం శాంతి అంటే సన్యాసం స్వీకరించ వలసిన అవసరం లేదని, బ్రహ్మచర్యం పాటించవలసిన అవసరం లేదని చక్కగా సంసార జీవితంలో ఉంటూ శాంతి మార్గంలో పయనించా లన్నారు. ప్రతి మనిషి ఆశతో తాను అనుకున్నది దక్కించుకోవాలనుకుంటాడని అది దక్కనప్పుడు మనిషి నిరాశ నిసృహకు లోనవుతాడని అలా కాకుండా ఉండాలంటే ఆశను చంపుకొని జీవించాలన్నారు. గతంలో తాను కూడ దుర్వ్యస నాలకు గురైన సమయంలో ఓం శాంతి వారే తనను సన్మార్గంలో నడిపారని వివ రించారు. ఓం శాంతి అనేది ఎవరైన ఆచరించవ్చని, దాని గురించి ఎవరికైన అపోహలు ఉంటే వివరించుకోవాలన్నారు. ఆహార విశయంలో పలు మార్పులే తప్ప జీవన విధానంలో ఎటువంటి మార్పులు ఉండవని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ భీమునిపల్లె లక్ష్మిదేవినాగరాజు, పోరెడ్డి నరసింహారెడ్డి, కాకర్ల నాగేశారెడ్డి, మోహన్‌రెడ్డి, బ్రహ్మకుమారీలు పాల్గొన్నారు.

## బాబుష్యూరిటి భవిష్యత్తుకు గ్యారెంటీలో మౌనికారెడ్డి



ప్రొద్దుటూరు, జనవరి 27, ప్రభాతవార్త

ప్రొద్దుటూరు పురపాలక సంఘం పరిధిలోని శ్రీనివాస్‌నగర్‌లో శనివారం నిర్వహించిన బాబు ష్యూరిటి భవిశ్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో ప్రొద్దుటూరు టిడిపి ఇంచార్జ్ జీవి ప్రవీణ్‌కుమార్ రెడ్డి సతీమణి మౌనికారెడ్డి, సోదరి హరితారెడ్డి పాల్గొన్నారు. ఈ సంధర్భంగా తెలుగుదేశం పార్టీ ప్రకటించిన సంక్షేమ పథకాలను ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో సురసుర శ్రీనివాసులు, మధు, పుల్లయ్య, కరీముల్లా, తాటి శ్రీనివాసులుయాదవ్, ఆవుల దస్తగిరయ్య, కరీముల్లా, పట్నం మాబాష, గౌస్‌మొహిద్దీన్, పుల్లారెడ్డి, శ్రీనివాసులరెడ్డి, మార్తల ప్రతాప్‌రెడ్డి, హోటల్ మధు మరియు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కూరగాయల మార్కెట్ వేలం పాటలో వాగ్వివాదం

**రూ. కోటి 33లక్షలకు పాట దక్కించుకున్న మల్లికార్జున**

ప్రొద్దుటూరు, జనవరి 27, ప్రభాతవార్త



ప్రొద్దుటూరు పురపాలక సంఘా నికి చెందిన కూరగాయల మార్కెట్ వేలంపాటలో పాట దారులు కమీషనర్ వెంకట రమణయ్యతో వాగ్విదానికి దిగారు. శనివారం పురపాలక సంఘం కార్యాలయంలో వేలంపాట నిర్వహించగా ఆరుగురు వేలంపాట దారులు పాల్గొన్నారు. మున్సి పల్ వైస్‌చైర్మెన్ ఖాజాకు చెందిన వర్గీయులు వేలంపాట ముగింపుపై కమిషనర్‌తో వాగ్విదానికి దిగారు. వేలంపాట నిబంధనల మేరకు ఈ పాట పాడిన మొత్తాన్ని మూడుసార్లు పలికి వేలం పాట దారులకు తెలిపితే తర్వాత వేలంపాటను ధృవీకరించాల్సి ఉండగా మున్సిపల్ కమీషనర్ ఆర్‌ఓలు ఇద్దరు కలిసి మున్సిపల్ వైస్‌చైర్మెన్ ఆయిల్ మిల్ ఖాజా వర్గీయులకు దక్కకుండా చేయడానికేనని ఆయిల్‌మిల్ ఖాజా వర్గీయులు ఆరోపిం చారు. వైస్‌చైర్మెన్ ఖాజా ఈ విశయం తెలుసుకొని మరోసారి పాట నిర్వహిస్తే పురపాలక సంఘానికి ఆదాయం వస్తుందని కమీషనర్‌ను కోరారు. అంతకు మునుపు మార్కెట్ సంఘం నాయకులు కమీషనర్‌తో వాగ్వాదానికి దిగారు. నిబంధనల మేరకు వ్యవహరించామని కమీషనర్ స్పష్టం చేయడంతో వైస్‌చైర్మెన్ మిగతా పాటదారులు వెనుదిరిగి వెల్లారు. ఈ పాటలో గతేదాడి రూ.కోటి 28లక్షలుయ రాగా ప్రస్తుతం రూ.కోటి 33 లక్షలతో మల్లికార్జున దక్కించుకున్నట్లు కమీషనర్ ప్రకటించారు. చేపల మాంసం పాటలో గతేడాది రూ.5.86లక్షలు మున్సిపల్ ఖజానాకు ఆదారం రాగ ప్రస్తుతం 6.05లక్షలు ఆదాయం వచ్చినట్లు చెప్పారు. కార్యక్రమంలో ఆర్వో నూర్ మహమ్మద్, ఆర్ఐ శివచరన్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## బాలసుబ్రమణ్యం పోస్టర్లు చించివేత

సంబేపల్లె, జనవరి 27, ప్రభాతవార్త



రాజంపేట పార్లమెంటు టీడీపీ అభ్యర్ధి సుగవాసి బాలసుబ్రమణ్యం రా.. కదలిరా సభకు ఏర్పాటు చేసిన పోస్టర్లను గుర్తు తెలియని వ్యక్తులు చించివేశారు. శనివారం పీలేరులో చంద్రబాబు నాయుడు నిర్వహించే సభకు గాలివీడు నుంచి పీలేరు వరకు రోడ్డుకు ఇరువైపులా చంద్రబాబు నాయుడు, లోకేష్, ఎన్టీఆర్, బాలసుబ్రమణ్యం ఉన్న పోస్టర్లను ఏర్పాటు చేశారు. శుక్రవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు గాలివీడు నుంచి కలకడ వరకు గల పోస్టర్లను చించివేశారు. తమ ప్రియతమ నాయకుడు పోస్టర్లను చించడంపై టీడీపీ నాయ కులు, కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేశారు. దొంగ చాటుగా పోస్టర్లు చించడం సిగ్గుచేటని ఇటువంటి దారుణమైన చర్యలకు ఉపక్రమించడం తగదన్నారు. పోస్టర్లు చించినంత మాత్రాన తమ నాయకుడికి జరిగే నష్టం ఏమీ లేదని జనాలలో తమ నాయకుడిపై ఉన్న ప్రేమాభిమానాలు ఓర్వ లేకనే ఇటువంటి దుశ్చర్యలకు పాల్పడ్డారన్నారు.

## సభకు భారీగా కదలిన తెలుగు తమ్ముళ్ళు

పెద్దమండ్యం జనవరి 27 ప్రభాతవార్త



పీలేరులో శనివారం జరిగిన తెలుగు దేశం పిలుస్తుంది రా.. కదలిరా కార్యక్రమానికి మండలం నుండి వందలవాహనాల్లో తెలుగు దేశంపార్టీ కార్యకర్తలు, నాయకులు అభిమానులు భారీగా కదలి వెళ్ళారు. ఇంచార్జి శంకర్ పలు వాహనాలు ఏర్పాటు చేయగా, ప్రముఖ పారిశ్రామికవేత్త దాసరిపల్లె జయచంద్రా రెడ్డి ఆద్వర్యంలో పలువాహనాల్లో ప్రజలు భారీగా తరలివెళ్ళారు. మండలంలోని మాజి అద్యక్ష్యుడు సిద్దవరం ప్రసాద్, అద్యక్ష్యుడు వెంకటరమణ తమవర్గం సభ్యులతో తరలివెళ్ళారు.జయచంద్రారెడ్డి 1.5లక్షలతో యాలకి అరటిపండ్లతో ఏర్పాటు చేసిన గజమాలతో నారచంద్ర బాబును సత్కరించడం ప్రజలను ఆకట్టుకుంది. ఈ సమావేశంకు హాజరైన జన సంద్రం పార్టీపూర్వ వైభవంకన్నా రెట్టింపుగా ప్రజలు, అభిమానులు తరలి రావడం ప్రజాప్రభంజనంగా తలపించడం విశేషం.

## అందని ద్రాక్షలా బీబీఏ, బీసీఏ కోర్సులు

కడప ఎడ్యుకేషన్, జనవరి 27, ప్రభాతవార్త




బీబీఏ, బీసీఏ బీఎంహెచ్ కోర్సులను ఏఐసీటీ (ఆల్ ఇండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్) తో అనుసంధానం చేయడం వల్ల డిగ్రీ కళాశాలల మనుగడ ప్రశ్నార్థకంగా మారి పేద విద్యార్థులకు విద్య అందని ద్రాక్షలా మారుతోందని కావునా ఏఐసీటీఈ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని ప్రగతిశీల విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యదర్శి సుబ్బరాయుడు డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన ఎన్ఈపీ వల్ల ప్రాథమిక విద్యా వ్యవస్థ సర్వనాశనం అయిందన్నారు. ఎప్పుడు మరలా ఎన్ఈపీలో భాగంగా ఏఐసీటీఈ పరిధిలోకి బీబీఏ, బీసీఏ, బీఎంహెచ్ కోర్సులను తేవడం వల్ల ఈ ప్రభావం డిగ్రీ విద్యపై పడుతుందన్నారు. ఏఐసీటీఈ పరిధిలోని ఎంబీఏ, ఎంసీఏ, ఫార్మసీ కాలేజీల్లో అధిక ఫీజులు చెల్లించలేక పేద విద్యార్థులు డిగ్రీ వైపు వెళ్తున్నారని తెలిపారు. పేద, మధ్య తరగతి విద్యార్థులకు తక్కువ ఫీజులతో బీబీఏ, బీబీసీ లాంటి కోర్సులు అందిస్తున్న డిగ్రీ కాలేజీలపై ఇలాంటి భారాన్ని మోపడం సరైంది కాదన్నారు. కావునా డిగ్రీ విద్యార్థులను ఉన్నత చదువులకు దూరం చేసే నూతన జాతీయ విద్యా విధానంలో భాగమైన ఏఐసీటీఈ డిగ్రీ విద్యా వ్యవస్థను భాగస్వామ్యం చేయాలనే ఆలోచనను ఆపాలని కోరారు. లేకపోతే రాష్ట్ర వ్యాప్తంగా డిగ్రీ విద్యార్థులతో పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఎస్‌యూ నాయకులు ప్రకాష్, ఆనంద్, ఆర్‌వైఎఫ్ నాయకుడు భాస్కర్ పాల్గొన్నారు.

## పాతసంగటిపల్లెలో జగనన్న ఆరోగ్య సురక్ష



పెండ్లిమర్రి, జనవరి 27, ప్రభాతవార్త:

మండలంలోని పాతసంగటిపల్లె గ్రామంలో శనివారం ఉదయం జగనన్న ఆరోగ్య సురక్ష 2వ విడత కార్యక్రమం మండల అభివృద్ధి అధికారి జగన్ మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. గ్రామంలోని ప్రజలకు పెండ్లిమర్రి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు కీళ్ల నొప్పులు, కంటి, గుండె జబ్బులకు, గర్భవతులకు సంబంధించిన అనేక రకాల వ్యాధులకు రక్త పరీక్షలు మరియు 104లోని ఈసీజీ ద్వారా పరిశీలించి వాటికి సంబంధించిన మందులను వారికి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైద్యులు సమీరా భాను, డా.ఇంద్రాణి, డా.షర్మిల, డా.విజయకుమార్, పంచాయతీ కార్యదర్శులు లక్ష్మీపతి, కిరణ్‌కుమార్, ఏఎన్ఎం లక్ష్మీ చైతన్య, వాలంటీర్లు, వెల్లటూరు ఎంపీటీసీ, పాత సంగటిపల్లె సర్పంచ్ భర్త మనోహర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## క్రమశిక్షణతో కూడిన విద్యతోనే ఉన్నత భవిష్యత్తు



ఖాజీపేట,జనవరి 27,ప్రభాతవార్త:

క్రమశిక్షణతో కూడిన విద్యతోనే ఉన్నత భవిష్యత్తు సాధ్యమని ప్రధానోపాధ్యాయులు రవిబాబు అన్నారు. ఖాజాపేట మండలం అప్పనపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు శ్రీ పాద శ్రీ వల్లభ అక్షయ పేవా సమితి ఆధ్యవర్యంలో పదవ తరగతి చదువుతున్న 25 మంది విద్యార్థులకు ఉచిత ఎస్ ఎస్ సి స్టడీ మెటీరియల్ పంపిణి చేశారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు రవిబాబు మాట్లాడుతూ...ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో, రాబోవు పదవ తరగతి పరీక్షలను కష్టపడి చదివి,మంచి మార్కులు సంపాదించి మంచిపేరు తీసుకుని రావాలని సూచించారు. శ్రీ పాద శ్రీ వల్లభ అక్షయ సేవా సమితి అధ్యక్షుడు కొండల.భరద్వాజ రెడ్డి మాట్లాడుతూ...మా సేవా సంస్థ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకుమంచి భవిష్యత్తు ఇవ్వాలనే ఉద్దేశంతో,ఉచిత విద్యా,పరీక్ష సామాగ్రి అందజేస్తున్నాం అని తెలిపారు.ప్రొద్దుటూరు పట్టణానికి చెందినటువంటి ఎమ్.షణ్ముఖ దక్షిత్,ఎమ్.దక్షిత సహకారంతో అప్పనపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు ఉచిత స్టడీ మెటీరియల్ పంపిణి చేయడం జరిగిందని, దాతలకు పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యా యులు సుబ్బారెడ్డి,పెంచలయ్య,రెహమాన్,మీకోసం విష్ణు వర్ధన్,ఇమ్మడి శెట్టి సతీష్ బాబు,వేములూరి మాల కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

గాలివీడు, జనవరి 27(ప్రభాతవార్త):



మండలంలోని గోరాన్‌చెరువు గ్రామం పెద్దపల్లి బీసీ కాలనీకు చెందిన నల్లగుట్టపల్లె రామాంజనేయులు(23) అనే యువకుడు మృతిచెందాడు. మరొకరు గణేష్‌కు రెండు కాళ్లు విరిగాయని వారి బంధువులు తెలిపారు. గాయాలపాలైన బాధితుడిని మెరుగైన చికిత్స కోసం తిరుపతికి తరలించారు. శనివారం పీలేరుకు చంద్రబాబు సభకు వెళ్లి తిరుగు ప్రయాణంలో ఈ ప్రమాదం చోటు చేసుకుందని వారు అన్నారు. మృతిచెందిన రామాంజనేయులుకు ఇప్పటికే తండ్రి లేకపోవడం కూలి పనులు చేసుకుంటూ అనారోగ్యంతో ఉన్న అమ్మ బాగోగులు చూసుకొనే వాడని కొడుకు లేకపోవడంతో అమ్మ పరిస్థితి ఎలా ఉంటుందోనని వారి కుటుంబ సభ్యులు, గ్రామస్తులు విచారం వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## రోప్ స్కిప్పింగ్‌లో రాష్ట్ర స్థాయికి రవిచంద్ర, గౌతమ్ స్కూల్స్ విద్యార్థుల ఎంపిక



గాలివీడు, జనవరి 27(ప్రభాతవార్త):

మండల కేంద్రంలోని రవిచంద్ర ఇంగ్లీష్ మీడియం స్కూల్, గౌతమ్ స్కూల్ విద్యార్థులు రోప్ స్కిప్పింగ్‌లో రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు పాఠశాల యాజమాన్యం సింటో ఇమ్మానేయుల్, సైజుథామస్‌లు పేర్కొన్నారు. రవిచంద్ర స్కూల్‌కు చెందిన పి.వెంకటగోవర్ధన్(8వ తరగతి0, గౌతమ స్కూల్‌కు చెందిన కె.నవీన్‌కుమార్‌రెడ్డి(8వ తరగతి)లు ఎంపికైనట్లు తెలిపారు. వారు ఈ నెల 28, 29, 30వ తేదీలలో భీమవరంలో రాష్ట్ర స్థాయిలో జరిగే పోటీలలో పాల్గొంటారని తెలిపారు. ఈ విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అభినందించారు.

## రైతులకు శిక్షణా కార్యక్రమం

వీరపునాయునిపల్లె జనవరి 27, ప్రభాతవార్త



మండలంలోని పాలగిరి గ్రామం నందు ఆర్ఎం కిసాన్ సెంటర్ నందు రైతులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వ హించారు ఆర్ ఎం కిసాన్ సెంటర్ ఎండి ఇసుకపల్లి రాజశేఖర్ రెడ్డి రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ లాభసాటి వ్యవసాయము ఏ విధంగా చేయాలి అని వివరించారు వ్యవసాయ విధానాన్ని ఎన్నో పరిశోధనల విధానం ఆవిష్కరించబడినదని ఆయన తెలిపారు కిసాన్ సెంటర్ నందు ప్రతి శనివారం ఉచితంగా శిక్షణ ఇవ్వబడును అని ఆయన తెలిపారు. ఇందు కోసం రైతులు ముందుగా తమకు తెలియజేస్తే వారికి వసతి సదుపాయాలను ఏర్పాటు చేస్తామని ఆయన తెలిపారు 9154674145 తెలియజేయ వలసినదిగా తెలియజేయవలసినదిగా కోరారు

## ఎలక్ట్రీషియన్లకు అండగా ఉంటాం

**టిడిపి ఇంఛార్జి బిటెక్ రవి**

వేంపల్లె జనవరి 27, ప్రభాతవార్త



ఎలక్ట్రీషియన్లకు ఎల్లవేళలా తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని పులి వెందుల టిడిపి ఇంఛార్జి మారెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డి భరోసా నిచ్చారు. శనివారం స్థానిక ఎలక్ట్రీషియన్స్ కార్యాలయం వద్ద ఆయన జెండా ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ టిడిపి పాలనలో ఎలక్ట్రీషియన్లకు, చేతివృత్తి దారులకు బ్యాంకుల ద్వారా సబ్సిడీ రుణాలు, పనిముట్లు పంపిణీ చేశామన్నారు. వైకాపా పాలనలో ఎలాంటి రుణాలు లేవని ఆరోపించారు. అలాగే టిడిపి అధికారం లోకి వస్తే ఎలక్ట్రీషియన్ల కార్యాలయ ఏర్పాటుకు ప్రభుత్వ స్థలాన్ని కేటాయించి, భవన నిర్మాణ కోసం నిధులు మంజూరు చేస్తామన్నారు. ప్రమాదవశాత్తు గాయాలైన వారి కుటుంబాలకు భీమా కల్పించి ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఎలక్ట్రీషి యన్ల సమస్యలను అధినేత చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఎలక్ట్రీషియన్లందరూ టిడిపికి మద్దతుగా నిలవాలన్నారు. కార్యక్రమంలో టిడిపి మైనార్టీనేత ఎస్ఎస్ దర్బార్, ఎలక్ట్రీషియన్ నేతలు జిలాన్, మునికుమార్, మహమ్మద్ గౌస్, యస్దాని, బాబాఫక్రుద్దీన్, అల్లాని పాల్గొన్నారు.

## పెండింగ్ బకాయిలను వెంటనే చెల్లించాలి

రాయచోటి, జనవరి 27, ప్రభాత వార్త :




ఉపాధ్యాయుల పెండింగ్ బకాయిలు ప్రభుత్వం వెంటనే చెల్లించాలని ఆంధ్ర ప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం (ఎపియుఎస్), రాష్ట్ర ఉపాధ్యక్షులు రామాం జినేయ ప్రసాద్ కోరారు. అన్నమయ్య జిల్లా ముఖ్య కార్యకర్త సమావేశం శనివారం స్థానికంగా రాయచోటి పట్టణం ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న డిఏ బకాయిలు, సిపిఎస్ అరియర్స్, పిఎఫ్ అరియర్స్, ఏపీజిఎల్ఐ లోన్లు తదితర బకాయిలను ఉద్యోగ ఉపాధ్యాయులకు వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గౌరవాధ్యక్షులు పరుశురాం, ఆంజినేయులు మాట్లాడుతూ ఎన్నికల కేంద్రం ఉన్న పాఠశాలలో నాడు – నేడు పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని అధికారులు ఉపాధ్యాయులపై ఒత్తిడి చేస్తున్నారు కాని పాఠశాల ఖాతాలో డబ్బులు లేకుండా ఏ విధంగా పనులు చేయాలని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. పాఠశాల ఖాతాలో అమౌంట్ జమ చేసేలా చూడాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. జిల్లా అధ్యక్షులు ఎం. నరసింహులు మాట్లాడుతూ పాత పెన్షన్ విధానం తప్ప ఏ పెన్షన్ విధానాన్ని ఎపియుఎస్ అంగీకరించదని ఉద్ఘాటించారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు టి. నాగేశ్వర రావు, రాష్ట్ర కార్యదర్శి టి. మధుమతి మాట్లాడుతూ ఉపాధ్యాయులకు అమలు చేస్తున్న ముఖ ఆధారిత అటెండెన్స్ విధానం ద్వారా ఉపాధ్యాయులు తీవ్ర ఒత్తిడి గురవుతున్నారని, ముఖ ఆధారిత అటెండెన్స్ విధానాన్ని రద్దు చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా కోశాధికారి కె. శివశంకర్, జిల్లా ఉపాధ్యక్షులు నరేంద్ర, జిల్లా కార్యదర్శులు బాలాజీ, శ్రీనివాసులు, జిల్లా మహిళా కో కన్వీనర్ శైలజ, ఆపస్ నాయకులు రెడ్డెయ్య రాజు, మధుసూధన్‌రావు, రాంప్రసాద్, మనోహర్, చెన్న క్రిష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా మద్యం అమ్ముతున్న వ్యక్తి అరెస్ట్

నందలూరు, జనవరి 27 ప్రభాతవార్త

నందలూరు మండల పరిధిలోని చెయ్యేరునది సమీపాన రాజంపేట మండలం దిగువ మందపల్లె గ్రామానికి చెందిన కొండూరు సుబ్బరాజు అనేవ్యక్తి అక్రమంగా మద్యం అధిక ధరలకు అమ్ముతున్నట్లు వచ్చిన సమాచారం మేరకు అక్కడికి వెళ్లగా అతని వద్ద 20 మద్యం బాటిళ్లు ఉండడంతో అదుపులోకి తీసుకోవడం జరిగిందని అక్రమ మద్యం అధిక ధరలకు విక్రయిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎస్ఐ రాముడు, కానిస్టేబుళ్లు మహేంద్ర, రామకృష్ణలు పాల్గొన్నారు.

## నకిలీ పోలీసు అరెస్ట్

రాజంపేట అర్బన్, జనవరి 27 ప్రభాతవార్త



రాజంపేట పట్టణంలో పోలీసు అంటూ వాహనాలు ఆపి జరిమానాలు విధిస్తూ పోలీసుల కన్నుగప్పి అక్రమార్జనకు ఓ నకిలీ పోలీసును రాజంపేట అర్బన్ పోలీసులు ఎట్టకేలకు పట్టుకున్నారు. బద్వేలు పట్టణానికి చెందిన శివయ్య హోంగార్డు, పోలీసు అంటూ నకిలీ ఐడి కార్డులతో దందాలకు పాల్పడేవాడు. పెళ్లి చేసుకునేటప్పుడు కూడా పోలీసు అంటూనే నమ్మబలికాడు. ఈ విషయం పోలీసులకు సమాచారం అందడంతో వత్తలూరు రోడ్డులో అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేశారు. నిందితుడు శివయ్య నుంచి వాకీటాకి, నకిలీ ఐడి కార్డులు స్వాధీనం చేసుకున్నట్లు అర్బన్ సిఐ మద్దెయ్య ఆచారి తెలిపారు. సమావేశంలో ఎస్ఐ మోహన్‌గౌడ్, ఎఎస్ఐ ప్రసాద్‌వర్మ తదితరులు పాల్గొన్నారు.

## పీలేరుకు భారీగా తరలిన టిడిపి శ్రేణులు



చిట్వేలి, జనవరి 27 ప్రభాతవార్త

టిడిపి జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పీలేరులో నిర్వహిస్తున్న తెలుగు తమ్ముళ్ల రా కదలిరా పిలుపుతో శనివారం చిట్వేలి నుంచి టిడిపి, జనసేన నాయకులు, అభిమానులు పెద్దఎత్తన తరలివెళ్లినట్లు మండల యువ నాయకులు కాకర్ల నాగార్జున తెలిపారు. ఆంధ్ర రాష్ట్ర ప్రజలు ఆలోచన మారిందని, వైసిపిని ఇంటికి పంపడమే ఇక తరువాయని అన్నారు. జనసేన కలయికతో ముక్కా ఫౌండేషన్ అధినేత రూపానందరెడ్డి రాకతో రైల్వేకోడరులో టిడిపి పార్టీకి పూర్వవైభవం రానున్నదని ఆశాభావం వ్యక్తం చేశారు. అన్నివర్గాలను కలుపుకుని ఐక్యతగా ముందుకెళ్లి కోడూరు ఎమ్మెల్యే స్థానాన్ని కైవసం చేసుకుంటామన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి, జనసేనల ఉమ్మడి గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఉద్యోగులు, నిరుద్యోగులు, యువత, అన్నివర్గాలవారు ఎన్నికల్లో సరైన నిర్ణయం తీసుకుంటారన్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం సీనియర్ నాయకులు లారీ సుబ్బరాయుడు, బాలు రామాంజులు, మన్నూరు సత్యనారాయణ, రత్తిన సిద్దయ్య, మిట్ట మీద బాబు, కాటూరి నరసింహులు, మన్నూరు వెంకటేశ్వర్లు, నంద్యాల ధనంజయ్య, దేరంగుల వెంకటేష్, కార్యకర్తలు, అభిమానులు తరలివెళ్లారు

## నల్లారి కృషి.. రా.. కదలిరా సూపర్ సక్సెస్

**కలికిరి, జనవరి 27, ప్రభాతవార్త:**



పీలేరులో శనివారం జరిగిన రా కదలిరా కార్యక్రమంలో గ్రాండ్ సక్సెస్ అయ్యింది. తెదేపా శ్రేణులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరయ్యారు. పీలేరు నియోజకవర్గం తెదేపా అభ్యర్థి నల్లారి కిశోర్ కుమార్‌రెడ్డి తన బలాన్ని ఈ సభ ద్వారా చాటుకున్నారు. రా.. కదలిరా సభకు గత వారం రోజులుగా నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి అన్నమయ్య జిల్లా రాజంపేట పార్లమెంటు పరిధిలో పర్యటించి తెదేపా శ్రేణులను సమయాత్తం చేశారు. తెదేపా నాయకులు, కార్యకర్తలు మోటారు బైకులలో అదే విధంగా అధిక సంఖ్యలో వాహనాల్లో పీలేరులో జరిగిన సభకు హాజరయ్యారు. సభలోని జనాలను చూసి తెదేపా జాతీయ అధ్యక్షుడు సంతోషం వ్యక్తం చేశారు. జరగబోయే ఎన్నికల్లో ఉమ్మడి చిత్తూరు జిల్లాల్లో అన్ని సీట్లు తెదేపా కైవసం చేసుకోవడం ఖామని చంద్రబాబునాయుడు ధీమా వ్యక్తం చేశారు. పీలేరు సభను విజయవంతం చేయడంలో నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి చొరవ చూసి చంద్రబాబునాయుడు సంతోషం వ్యక్తం చేసి ప్రత్యేకంగా కిశోర్‌కుమార్‌రెడ్డిని అభినందించారు. రాష్ట్రంలో తెదేపా అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డికి మంత్రి పదవి ఇచ్చి మరోసారి పీలేరులో జరిగే సభకు తాను హాజరవుతానని చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. కిశోర్‌కుమార్‌రెడ్డికి మంత్రి పదవి ఇస్తానని చంద్రబాబునాయుడు చెప్పడంతో సభ మొత్తం హర్షధ్వానాలతో దద్దరిల్లింది. పీలేరు సభకు నియోజకవర్గంలోని అన్ని మండలాల నుంచి తెదేపా కార్యకర్తలు, నాయకులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. కలికిరి మండలంలోని 14 పంచాయతీల్లో తెదేపా నాయకులు, కార్యకర్తలు ప్రత్యేక చొరవ చూపారు. రాజంపేట పార్లమెంటు జిల్లా టీడీపీ ఉపాధ్యక్షులు వాసనూరి చంద్రశేఖర్, కలికిరి మండలం సీనియర్ నాయకులు కె.సహదేవరెడ్డి, నాయకులు సురేష్‌కుమార్‌రెడ్డి, కంభం వెంకటరమణారెడ్డి, బి.జనార్ధన్ గౌడ్, చీకటిపల్లి మాజీ సర్పంచ్ సుధాకర్‌రెడ్డి, కలికిరి సర్పంచ్ ఆర్.ప్రతాప్‌కుమార్‌రెడ్డి, మర్రికుంటపల్లె పంచాయతీ సర్పంచ్ ఎ.రెడ్డిరామ్, గుండ్లూరు సర్పంచ్ సైపుల్లా, పీలేరు నియోజకవర్గం తెదేపా ఎస్సీ సెల్ అధ్యక్షులు కె.అగస్టీశ్వర్, పీలేరు నాయకులు ఎర్రంరెడ్డి, కృష్ణారెడ్డి, తెదేపా మహిళా నాయకురాలు రోజా, కొటాల చల్లయ్య, మర్రికుంటపల్లె పంచాయతీ టీడీపీ సీనియర్ నాయకుడు చిన్నరెడ్డయ్య, శంకరయ్య, ఎంపీటీసీ చిరంజీవమ్మ, యువనాయకులు కార్తీక్, రెడ్డయ్య, పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పీలేరు బహిరంగసభకు తరలివెళ్ళిన టిడిపి, జనసేన నాయకులు



**మదనపల్లె, జనవరి 27 ప్రభాతవార్త :**

పీలేరులో శనివారం జరిగిన తెలుగుదేశం పార్టీ రా కదలిరా భహిరంగసభకు మదనపల్లె నియోజకవర్గం నుంచి టిడిపి, జనసేన పార్టీ నాయకులు వాహనాల్లో పెద్దఎత్తున తరలి వెళ్ళారు. మాజీ ఎమ్మెల్యేలు దొమ్మలపాటి రమేష్, షాజహాన్ బాషా, రాటకొండ బాబురెడ్డి, రాష్ట్ర తెలుగుయువత అధ్యక్షులు శ్రీరామ్‌చినబాబు, డిఆర్ తులసీప్రసాద్, జనసేన పార్టీ రాయలసీమ కోకన్వీనర్ రాందాస్‌చౌదరి, నియోజకవర్గనాయకులు శ్రీరామా రామాంజనేయులు, టిడిపి రాజంపేట పార్లమెంటరీ అధికార ప్రతినిధి ఆర్‌జె.వెంకటేష్, రాష్ట్ర మైనార్టీ నాయకులు ఎస్‌ఎ.మస్తాన్‌లు వాహనాల్లో ర్యాలీగా పీలేరు సభకు తరలివెళ్లారు. వీరితో పాటు టిడిపి, జనసేనకు చెందిన నాయకులు పఠాన్‌ఖాదర్‌ఖాన్, దొరస్వామినాయుడు, రాటకొండ మధుబాబు, మహిళలు తరలివెళ్ళారు.

## నష్టాలు కలిగించే పథకాలు మానుకోండి

### బహుజనసేన అధ్యక్షులు శ్రీచందు

**మదనపల్లె, జనవరి 27 ప్రభాతవార్త :**



ఆటో కార్మికులకు నష్టాన్ని కలిగించే పథకాలు మానుకోవాలని బహుజనసేన ఆటో సంఘాల జేఏసి, బహుజనసేన రాష్ట్ర అధ్యక్షులు శ్రీచందు తెలిపారు. శనివారం పట్టణంలోని మిషన్‌కాంపౌండులో ఆటో కార్మికుల గర్జనసభ జేఏసి నాయకులు రెడ్డిబాషా అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓట్ల రాజకీయం చేయాలని చూస్తే కార్మికుల తిరుగుబాటు తప్పదన్నారు.రాబోయే ఎన్నికల నేపథ్యంలో మ్యానిఫేస్టులో ప్రకటించిన మోసపూరిత హామీలను నమ్మవద్దన్నారు. కార్మికుల కుటుంబాల మద్య చిచ్చుపెట్టే ప్రయత్నం ప్రభుత్వాలు చేస్తున్నాయన్నారు. రాష్ట్రంలో ఎంతో సామాజిక బాధ్యతల కలిగిన ఆటో వృత్తి అన్నారు. అంబులెన్స్ లేని రోజుల్లో అత్యవసర పరిస్థితుల్లో ఆటోలను వినియోగించేవారన్నారు. పథకాల ద్వారా ఆటో వ్యవస్థ కుటుంబపడుతోందన్నారు. ఉచిత పథకాలు ఇవ్వాలంటే ప్రతి కార్మికునికి నెలకు రూ.15వేలు జీతభత్యాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీరాములురెడ్డి, రెడ్డిబాషా, గంగులప్ప, నాగార్జున, ఆనంద్ పాల్గొన్నారు.

## బీసీ, ఎస్సీ, ఎస్టీలకు తేదేపాతోనే న్యాయం

### నియోజకవర్గ ఇన్‌చార్జ్ బిటెక్ రవి



**పులివెందుల, జనవరి 27 ప్రభాతవార్త :**

బీసీ, ఎస్సీ, ఎస్టీ లకు తెదేపా పాలనలో లోనే సముచిత న్యాయం కలుగుతుంది అని నియోజక వర్గ ఇంచార్జీ బిటెక్ రవి అన్నారు.పులివెందుల మున్సిపల్ కేంద్రం నగరి గుట్ట నందు బిటెక్ రవి మరియు ఆయన సతీమణి లతా రెడ్డి తో కలిసి శనివారం బాబు ష్యూరిటి - భవిష్యత్తు కు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీ , ఎస్సీ, ఎస్టీ లకు వైకాపా ప్రభుత్వం లో ఏటువంటి మేలు జరగలేదు అన్నారు.కేవలం కులానికి ఒక కార్పొరేషన్ ఏర్పాటు చేశారు కానీ ఒక్క కార్పొరేషన్ కు కూడా నిధులు ఇవ్వలేదు అని అటువంటపుడు కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఏమి లాభం అన్నారు. బీసీ కార్పొరేషన్ ద్వారా ఒక్కరి కన్న సబ్సిడీ రుణాలు ఇచ్చారా అని అదే చంద్ర బాబు నాయుడు పాలనలో వేల కోట్ల రూపాయిలు ఖర్చు చేయడం జరిగింది అన్నారు. చంద్ర బాబు పాలనలో ఎస్సీ, ఎస్టీ ల విద్యార్థులకు బెస్ట్ అవైలబుల్ స్కూల్ పథకం ద్వారా వేల మందికి ఉచిత కార్పొరేట్ విద్యను అందించారని,అలాగే వేల మందికి సబ్సిడీల పై వాహనాలు కూడా ఇవ్వడం జరిగింది అని అదే జగన్ పాలనలో విద్యార్థుల బెస్ట్ అవైలబుల్ పతకం గంగలో కలిపారు అని ఒక్కరికీ కూడా సబ్సిడీ పై వాహనాలు ఇచ్చిన దాఖలాలు లేవని అన్నారు.ఇలా ఏమి ఇవ్వకుండా అన్ని వర్గాలవారికి జగన్ మోహన్ రెడ్డి తీవ్ర అన్యాయం చేశారని కావున వచ్చే ఎన్నికల్లో తెదేపా కు ఓటు వేసి మళ్లీ సంక్షేమ ప్రభుత్వాన్ని అధికారం లోకి తెచ్చుకుందాం అని ప్రజలకు తెలియచేస్తు తెదేపా ప్రభుత్వ మానిఫెస్టో కరపత్రాలను పంపిణీ చేసి ఒక్క సారి అవకాశం ఇవ్వండి అని కోరారు. ఈ కార్యక్రమం లో మాజీ పట్టణ అధ్యక్షులు మద్దూరి వెంకట్రామిరెడ్డి, పట్టణ అధ్యక్షులు కొరియర్ ప్రసాద్,ఒన్నూరప్ప శ్రీను,స్ప్రైర్ బాషా,ఎన్సోబుల్ శీను,ఆకుల ప్రసాద్,జిల్లా పార్లమెంటరీ కార్యదర్శి బొజ్జ మైసూరా రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మెన్ మధు సూదన్ రెడ్డి, తూగుట్ల రాఘవ రెడ్డి , లింగాల మండల కన్వనర్ విశ్వనాథ రెడ్డి,రాష్ట్ర కార్మిక విభాగపు కార్యదర్శినల్లగారి భాస్కర్ రెడ్డి, రాష్ట్ర మైనార్టీ నాయకులు మహబూబ్ భాష,ఖాసిం వల్లి, ఓబుల సోమేశ్వర, దిగువపల్లి అమర్ , బింగి లక్ష్మి దేవి, ఖాసీం బీ, వరలక్ష్మి,లక్ష్మి దేవి, ఓబుల లక్ష్మి దేవి, తదితరులు పాల్గొన్నారు.

## భూసమస్యలపై తహశీల్దార్‌కు రైతులు విన్నపం

**మదనపల్లె, జనవరి 27 ప్రభాతవార్త :**



పట్టణ సమీపంలోని బికె పల్లె రెవెన్యూ గ్రామంలో సర్వేనెంబర్ 548/2లో 5.25 ఎకరాల భూమిని జరిపిటి క్రిష్ణప్ప పేరుతో పాసు పుస్తకం, పట్టా మంజూరు చేశారన్నారు. అయితే ఈ భూమి అనాధ ఆశ్రమం పేరుతో కొందరు భూకబ్జాకు పాల్పడుతున్నారని రైతు క్రిష్ణప్ప కుమారుడు శ్రీనివాసులు శనివారం తహశీల్దార్ మహబూబ్‌చాంద్‌కు విన్నవించారు. గత కొన్నేళ్ళుగా ఈ భూమిపై సర్వహక్కులు ఉన్నాయన్నారు. ఆరునెలల క్రితం ఇదే భూమిలో 20కుంటలు స్థలం కావాలని తహశీల్దార్‌కు అనాధ ఆశ్రమ నిర్వాహకులు ధరఖాస్తు మాత్రమే చేసుకొన్నారన్నారు. ధరఖాస్తు చేసుకొన్న పత్రం ఒక్కటే వారి వద్ద ఉందని ఈ భూమిలో ఎలాంటి హక్కు లేదని తెలిపారు. కులసంఘాల నాయకులు ప్రవేశించి ఈ భూమిపైన దౌర్జన్యంగా ఆక్రమించుకునేందుకు యత్నిస్తున్నారన్నారు. ఉన్నతాధికారులు విచారణ జరిపి న్యాయం చేయాలని ఆయన కోరారు.

## ప్రగతిపథంలో కురబలకోట మండలం

### ఎంపిపి దస్తగిరిసాబ్



**కురబలకోట, జనవరి 27 ప్రభాతవార్త :**

అధికారులు చిత్తశుద్దితో పనిచేయడం వల్ల కురబలకోట మండలం జిల్లా, రాష్ట్ర స్థాయిలో ప్రసంశాలు అందుకొందని ఎంపిపి దస్తగిరిసాబ్ అన్నారు. శనివారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిపి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రెవెన్యూ, వైద్య, విద్య, వైఎస్ఆర్ వెలుగు, సచివాలయ అధికారులు సమన్వయంతో పనిచేయడంతో సంక్షేమ పథకాలు ప్రజలకు అందాయని అధికారులను కొనియాడారు. ఇదే స్పూర్తితో పనిచేయాలని కోరారు. ముదివేడుకు పిహెచ్‌సి-2 మంజూరు అయ్యిందని తెలిపారు. మండలానికి 4637 ఆరోగ్యశ్రీకార్డులు మంజూరు అయ్యాయని వైద్యాధికారి క్రిస్టల్‌దాస్ తెలిపారు. పేదలకు 1974 ఇంటిపట్టాలు పారదర్శకంగా పంపిణీ చేశామని జగనన్న లేవుట్లలో ఇండ్లు నిర్మించుకొన్నారని తహశీల్దార్ భీమేశ్వర్‌రావు తెలిపారు. ఇందులో 1428మందికి సోమవారం నుంచి రిజిస్ట్రేషన్లు సచివాయాల్లో చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. 294 నూతన రేషన్‌కార్డులు మంజూరు అయ్యాయని తెలిపారు. కొత్తగా బోర్లు వేసుకొన్న రైతులకు 160 విద్యుత్‌సర్వీసులు మంజూరు చేశామని ట్రాన్స్‌కో సబ్‌ఇంజనీర్ రుద్రా తెలిపారు. జగనన్న లేవుట్లలో ఇండ్లు నిర్మించుకొన్న లబ్దిదారులకు 500మందికి విద్యుత్‌మీటర్లు సరఫరా చేశామన్నారు. అనంతరం శాఖల వారీగా ప్రగతిని సమీక్షించారు. ఈ సమావేశంలో వైస్ ఎంపిపి భూదేవి, మార్కెట్ కమిటీ ఛైర్మెన్ ఉమాపతిరెడ్డి, ఆర్‌బికే ఛైర్మెన్ శివశంకర్‌రెడ్డి, సర్పంచ్‌లు ఆర్‌కె.క్రిష్ణారెడ్డి, ఎంపిటిసిలు ఆనందరెడ్డి, సరస్వతి, అధికారులు దిలీఫ్‌కుమార్, అబ్దుల్‌షుకూర్, నీరజ, వెంకటేష్, వెంకటరెడ్డి, రామూర్తినాయక్, గ్రామ సెక్రటరీలు పాల్గొన్నారు.

## చంద్రబాబును కలిసిన సురేంద్రయాదవ్

**కురబలకోట, జనవరి 27 ప్రభాతవార్త :**



పీలేరు నియోజకవర్గంలో శనివారం జరిగిన తెలుగుదేవం పిలుస్తోంది రా కదలిరా బహిరంగసభకు విచ్చేసిన జాతీయ టిడిపి అధ్యక్షులు నారాచంద్రబాబునాయుడును రాజంపేట పార్లమెంటు బిసిసెల్ అధ్యక్షులు సురేంద్రయాదవ్ పుష్పగుచ్చం అందజేసి కలిశారు. కురబలకోట మండలం నుంచి ఈ సభకు ప్రజలు, కార్యకర్తలను వాహనాల్లో భారీగా తలరించారు. ఇన్‌చార్జ్ జి.శంకర్‌యాదవ్ ఆధ్వర్యంలో కూడా ఈ సభకు భారీగా జనసమీకరణ చేసి తరలించారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి పోటీలకు ఎంపికైన బాలికలకు బహుమతి ప్రధానం చేసిన ఆర్‌డిఒ



**రాజంపేట అర్బన్, జనవరి 27 ప్రభాతవార్త**

రాజంపేట పట్టణం ప్రభుత్వ బిసి సమీకృత బాలికల వసతిగృహం బాలికలు ఆడు దాం ఆంధ్రా కార్యక్రమంలో భా గంగా కబడ్డీ పోటీల్లో పాల్గొని నియోజకవర్గ స్థాయిలో విజ యం సాధించారు. తదుపరి జిల్లాస్థాయిలో జరిగే పోటీల్లో వారు పాల్గొంటారు. ఈ సందర్భంగా కబడ్డీలో ప్రతిభ చూపిన బాలికలకు ఆర్‌డిఓ జి.రామక్రిష్ణారెడ్డి 35 వేల నగదుతో పాటు ట్రోఫీని అందజేశారు. ఈ కార్య క్రమంలో తహశిల్దారు ఎం.సుబ్రమణ్యంరెడ్డి, మున్సిపల్ కమిషనర్ ఎం.జనార్ధన్‌రెడ్డి, విశ్రాంత పిఇటి షామీర్‌బాషా, వేణు, శరత్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారుల దీక్షకు మద్దతుగా మహాకార్య పౌండర్ పూర్ణిమ

**మదనపల్లెక్రైం, జనవరి 27 ప్రభాతవార్త :**



అనాధ పిల్లల ఆశ్రమం నిమిత్తం కోసం ప్రభుత్వం కేటాయించిన స్థలాన్ని కొందరూ భూ కబ్జాకు పాల్పడ్డారన్నారు. స్థలాన్ని కబ్జానుంచి కాపాడాలని చేపడుతున్న దీక్ష రెండవరోజు శనివారం కొనసాగింది. సబ్‌కలెక్టరేట్ కార్యాలయం వద్ద అనాధ ఆశ్రమం పిల్లలకు మద్దతుగా మహాకార్య పౌండేషన్ అధినేత పూర్ణిమ ఈ దీక్షలకు పలువురు సంఘీభావం తెలిపారు. అనాధలకు ఆశ్రమం పేరుతో ప్రభుత్వం కేటాయిస్తే భూకబ్జాదారులు ఆక్రమించడం సరికాదన్నారు.

## అల్లరిమూకల దాడిలో గాయపడిన వ్యక్తి మృతి

**మదనపల్లెక్రైం, జనవరి 27 ప్రభాతవార్త :**



అల్లరిమూకల దాడిలో గాయపడిన వ్యక్తి మృతి చెందినట్టు తాలుకా సిఐ శేఖర్ తెలిపారు. సిఐ కథనం మేరకు వివరాలిలా వున్నాయి. పట్టణంలోని భవానినగర్‌కు చెందిన సయ్యద్‌చాంద్‌బాషా (60) చిల్లరదుకాణం నిర్వహించుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ఈనెల 25వ తేది రాత్రి ఇద్దరు యువకులు సరుకులు తీసుకున్నారు. అనంతరం రూ.10లకు రెండు రూ5ల బిల్లలు ఇవ్వాలని దుకాణయజమాని చాంద్‌బాషాతో ఘర్షణ పడ్డారు. చాంద్‌బాషా చిల్లర లేదని తెలపటంతో అతనిపై దాడి చేశారు. ఈ దాడిలో గాయపడిన చాంద్‌బాషాను కుటుంబసభ్యులు జిల్లా ఆస్పత్రికి తరలించగా, పరిస్థితి విషమంగా వుందని బెంగళూరుకు తరలించారు. అప్పటి నుంచి బెంగళూరు ఆస్పత్రిలో చికిత్సలు పొందుతున్న చాంద్‌బాషా శనివారం ఉదయం మృతి చెందాడు. మృతదేహంను శవపంచనామా నిమిత్తం మదనపల్లె ఆస్పత్రికి తరలించారు. మృతుడి కుమారుడు ఇంతియాజ్‌బాషా ఫిర్యాదు మేరకు దాడి కేసును హత్యకేసుగా మార్పు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ శేఖర్ తెలిపారు.

## విద్యార్థులు క్రీడాస్పూర్తిని అలవరుచుకోవాలి

### డాక్టర్ రాధిక



**మదనపల్లెక్రైం, జనవరి 27 ప్రభాతవార్త :**

విద్యార్థులు క్రీడాస్పూర్తి అలవరుచుకోవాలని డాక్టర్ రాధిక తెలిపారు. శనివారం రెడ్డీస్‌కాలనీలోని భాష్యం పబ్లిక్‌స్కూల్ "భాష్యం ఇన్ట్రాస్పోర్ట్స్ మీట్" నిర్వహించారు. ఈ స్పోర్ట్స్ మీట్‌లో మదనపల్లె, పుంగనూరు భాష్యం విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులకు వాలీబాల్, ఖోఖో, కబడ్డీ, పరుగుపెందెం, క్రికెట్, లాంగ్‌జంప్ వంటి పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న డాక్టర్ రాధిక మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు చాల అవసరమన్నారు. క్రీడల్లో పాల్గొనటం ద్వారా మానిసక ఉల్లాసం కల్లుతుందన్నారు. దీంతో చదువుల్లో కూడా ప్రతిభచాటడంతో పాటు నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయన్నారు. అనంతరం క్రీడల్లో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ దుర్గాప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ షారీబా, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఉమ్మడి చిత్తూరు జిల్లా వాసులకు నంది, జాతీయ సేవారత్న పురస్కారాలు

**పీలేరు, జనవరి 27 ప్రభాతవార్త**



ఉమ్మడి చిత్తూరు జిల్లా వాసులు 9మందికి జాతీయ స్థాయి నంది, సేవారత్న పురస్కారాలు అందుకున్నారు. శనివారం హైదరాబాదు రవీంద్ర భారతిలో అభిలాష హెల్పింగ్ హ్యాండ్స్ ఆర్గనైజేషన్ 4వ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన ఈపురస్కార ప్రధానోత్సవంలో రేణిగుంటకు చెందిన ఏంఏ జబ్బార్ ట్రస్టు నిర్వాహకులు షేక్ ఫరీద్‌బాబా, హసీనాబానును జాతీయసేవా రత్న పురస్కారం, పీలేరుకు చెందిన అంతర్జాతీయ బహుబాషా నాటక రంగ కళాకారుడు ఖాదర్‌బాషా షేక్, జర్నలిజం మాస్ కమ్యూనికేటర్, ఫైన్ ఆర్ట్స్ కమ్యూనికేటర్ డాక్టర్ తుంగ యోగేష్‌బాబు, లైట్‌మ్యూజిక్ జానపద గాయని మోటివేటర్ గండికోట ప్రమీళ, శ్రీనటరాజ కూచిపూడి కళామందిరం నిర్వాహకురాలు ప్రముఖ నత్య కళాకారిణి హరితా నగేష్, పుంగనూరుకు చెందిన ప్రముఖ గాయని రచయిత్రి యాంకర్ స్రవంతి, ఉపాధ్యాయిని రచయిత్రి గాయత్రిదేవి గాయకులు ఎం.నారాయణస్వామి నంది పురస్కారాలను అందుకున్నారు. కార్యక్రమానికి ప్రముఖ సీనియర్ సినీ నటి పూర్ణిమ రత్నం, సినిమా నిర్మాతలు రామ సత్యనారాయణ, టీవీ షో ప్రొడ్యూసర్ కపిల్‌దేవ్, ప్రముఖ జ్యోతిష్య పండితులు, దైవజ్ఞశర్మ, రుద్రమదేవి, సెల్ఫ్ డిఫెన్సు అకాడమి వ్యవస్థాపకురాలు లక్ష్మీసామ్రాజ్యం, అభిలాష హెల్పింగ్ హ్యాండ్స్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు డాక్టర్ సరోజమ్మ, నిర్మాత విజయకుమార్ చేతుల మీదుగా ఈపురస్కారాలు అందుకున్నారు. ఈసందర్భంగా నాటక, సంగీత, నత్య, పలు సేవా రంగాలకు చెందిన 60 మందికి నంది, జాతీయ సేవారత్న పురస్కారాలను నిర్వాహకులు ప్రధానం చేశారు.

## జాతీయస్థాయి కబడ్డీ పోటీల ప్రారంభోత్సవ ర్యాలీ

### 27 రాష్ట్రాల కబడ్డీ జట్లు రాక : నేటి నుంచి ప్రారంభం



**రాజంపేట అర్బన్, జనవరి 27 ప్రభాతవార్త**

రాజంపేట పట్టణంలో 67వ జాతీయస్థాయి అండర్-14 బాలికల కబడ్డీ పోటీల ప్రారంభోత్సవ ర్యాలీ శనివారం ఉల్లాసంగా జరిగింది. నేటినుంచి ప్రారంభం కానున్న జాతీయస్థాయి కబడ్డీ పోటీలను పురస్కరించుకుని సన్నాహక ర్యాలీని అధికార యంత్రాంగం చేపట్టింది. క్రీడాజ్యోతితో జడ్‌పి ఛైర్మన్ ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి పాల్గొన్నారు. ర్యాలీలో బ్యాండ్‌మేళాలతో దేశవ్యాప్తంగా 27 రాష్ట్రాలకు చెందిన బాలికల జట్లు పాల్గొనగా వారంతా ర్యాలీలో ఉత్సాహంగా పాల్గొన్నారు. వివిధ రాష్ట్రాల బాలికలకు రాజంపేటలో ఘనస్వాగతం పలికారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ పోలా శ్రీనివాసులరెడ్డి, ఆర్‌ఐసిఇ భానుమూర్తి రాజు, జిల్లా ఉప విద్యాధికారిని వరలక్ష్మి, ఎస్‌జిఎఫ్ సెక్రటరి వసంత, ప్రధానోపాధ్యాయులు రమణయ్యశెట్టి,విశ్రాంత పిఇటి షామీర్‌బాషా పాల్గొన్నారు.

## విశ్వసనీయత లేని నాయకుడు చంద్రబాబు

### మలిశెట్టి వెంకటరమణ

**చిట్వేలి, జనవరి 27 ప్రభాతవార్త**

చంద్రబాబునాయుడు విశ్వసనీయత లేని నాయకుడని వైఎస్ఆర్‌సిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కనీస వేతన అడ్వైజరి బోర్డుమెంబర్ మలిశెట్టి వెంకటరమణ విమర్శించారు. శనివారం చిట్వేలిలో పాత్రికేయులతో మాట్లాడుతూ గతంలో మూడుసార్లు ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు ప్రజల్లో పూర్తిగా నమ్మకం కోల్పోయారని ప్రజలను మభ్యపెట్టేందుకు ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా పర్యటిస్తూ వైసిపి పాలనపై ఇష్టానుసారంగా నోరు జారుతున్నారని మండిపడ్డారు. చంద్రబాబు, లోకేష్‌లు కులాలు, కుటుంబాల మధ్య చిచ్చుపెట్టే స్థాయికి దిగజారారని ధ్వజమెత్తారు. అంతపెద్ద నేతగా పేరొందిన చంద్రబాబు చివరకు తమ్ముళ్లు తనకు ఒక్క అవకాశం ఇవ్వండి, టిడిపిని గెలిపించండి చౌకగా మద్యం అందిస్తానని సిగ్గు, ఎగ్గులేకుండా ఓటు అడుగుతున్నారని ఎద్దేవా చేశారు. గతంలో తాను చేసిన మేలును ఎక్కడా ప్రస్తావించకుండా కొత్తగా ముఖ్యమంత్రి కాబోతున్నట్లు అవకాశం కల్పించండి ప్రజలను అడగడం సిగ్గుచేటు అన్నారు. ప్రజలు లేక సభలు వెలవెలబోతున్నా జనసునామి అని చెప్పుకోవడం చంద్రబాబు ప్రత్యేకత అన్నారు. బడుగు బలహీనులు అంటే చంద్రబాబుకు గిట్టదని గతంలో బిసిలు జడ్జిలుగా ఉండటానికి అర్హత లేదని, ఎస్‌సిలలో పుట్టాలని ఎవరు కోరుకోరని తానన్న మాటలు అందరికీ తెలుసు అన్నారు. ఉచితాలు వద్దు అంటూ వైసిపి మేనిఫెస్టోని కాపీ కొడుతూ ప్రజలను ఆశపెడుతున్నారు. వైనాట్ 175 అనేదే మా టార్కెట్ మా నాయకుడి ధైర్యమే మా ధైర్యం చంద్రబాబునాయుడు గత ప్రభుత్వం కులానికి, మతానికి, పార్టీకి ప్రాధాన్యత ఇస్తూ జన్మభూమి కమిటీల ద్వారా మీకు కావాల్సినవారికి లంచాలు తీసుకొని ప్రభుత్వ పథకాలు ఇచ్చేవారన్నారు. గ్రామ సచివాలయం ద్వారా అర్హులైన ప్రతిఒక్కరికి వాలంటీర్ల సహాయంతో ప్రతి సంక్షేమ పథకాన్ని నిస్వార్థంగా అందిస్తుంటే మీకు మింగుడు పడకుండా జగన్ ప్రభుత్వంపై బురుదజల్లే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. మీరు ఎన్ని అడ్డదారులు తొక్కినా ప్రజా సంక్షేమంలో, అభివృద్ధిలో దేశంలో ఉన్న అందరి ముఖ్యమంత్రులతో పోటీ పడుతూ ప్రథమస్థానంలో దూసుకుపోతున్న జగన్‌ను ఎవరు అడ్డుకోవడం సాధ్యం కాదని తెలియజేశారు. మరొకసారి మేము అధికారంలోకి రావడం ఖాయమని తెలియజేశారు. 2024 ఎన్నికల్లో విజయం వైఎస్ఆర్‌సిపిదే అని మలిశెట్టి వెంకటరమణ ధీమా వ్యక్తం చేశారు.

## సబ్‌కలెక్టర్ కార్యాలయం వద్ద కొనసాగుతున్న దీక్ష

**మదనపల్లె, జనవరి 27 ప్రభాతవార్త :**

బికెపల్లి శివారు ప్రాంతంలోని సర్వేనెంబర్ 548, 540లో ప్రభుత్వ భూమిని అనాధ పిల్లల ఆశ్రమం నిమిత్తం కోసం ప్రభుత్వం కేటాయించిందన్నారు. ఈస్థలాన్ని కొందరూ భూ కబ్జాకు పాల్పడ్డారన్నారు. స్థలాన్ని కబ్జానుంచి కాపాడాలని చేపడుతున్న దీక్ష రెండవరోజు శనివారం కొనసాగింది. సబ్‌కలెక్టరేట్ కార్యాలయం వద్ద అనాధ ఆశ్రమం పిల్లలతో కలసి బహుజన సేన ఆధ్వర్యంలో నిరసన దీక్షలు జరుగుతున్నాయి. ఈ దీక్షలకు పలువురు సంఘీభావం తెలిపారు. ఈసందర్భంగా బహుజనసేన వ్యవస్థాపకులు శ్రీచందు మాట్లాడుతూ అనాధలకు ఆశ్రమం పేరుతో ప్రభుత్వం కేటాయిస్తే భూకబ్జాదారులు ఆక్రమించడం సబబాఅన్నారు. ఈస్థలాన్ని రెవెన్యూ అధికారులు వెంటనే అనాధ ఆశ్రమానికి అప్పచెప్పాలని డిమాండ్‌చేశారు. ఈకార్యక్రమంలో నాయకులు కొండపల్లి ఆనంద్, మురళి, కోణబాస్కర్,మాదవ్, రాజేంద్ర, చైతన్య సొసైటి చిన్నారులు పాల్గొన్నారు.

## రా కదిలి రా కార్యక్రమానికి తెలుగు తమ్ముళ్లు

### రెపరెపలాడిన టిడిపి పసుపు జెండా

**సిద్ధవటం జనవరి 27,ప్రభాతవార్త:**



మండలంలోని కడప చెన్నై జాతీయ రహదారిలో ఉన్న ఇండియన్ పెట్రోల్ బంకు వద్ద రాజంపేట నియోజకవర్గం తెలుగు దేశం పార్టీ ఇంచార్జ్ బత్యాల చెంగల రాయుడు సారథ్యంలో మండల పరిధి నుండి 30 కార్లు 2 బస్సులలో మండలంలోని తెలుగుదేశం పార్టీ రా కదలి రా ప్రోగ్రాం కు పీలేరుకు తరలి వెళ్లారు మండల పరధి నుంచి వచ్చిన కార్యకర్తలకు అన్ని వసతులు ఏర్పాటు చేశారు నేషనల్ హైవే పై ప్రతి వాహనానికి తమ పార్టీ జెండాలు కట్టుకొని తరలి వెళ్లారు విలేకరుల సమావేశంలో సిద్దవటం మండల అధ్యక్షులు జ్యోతి మోహన్ రెడ్డి మాట్లాడుతూ పీలేరు సభ చూస్తే వైఐపి పార్టీకి దడ పుడుతుందని అన్ని సామాజిక వర్గాలకు న్యాయం జరిగే ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అన్నారు మండల క్లస్టర్ ఇంచార్జ్ దశరశ రామానాయుడు మాట్లాడుతూ రాజధాని లేని ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమన్నారు అభివృద్ధికి ఆమడ దూరానికి వైసిపి ప్రభుత్వం రాష్ట్రాన్ని తీసుకపోయిందని ప్రాజెక్టులు నోచుకోక సాగునీరు లేక వ్యవసాయ భూములు బీడు భూములుగా మారుతున్నాయన్నారు ఉద్యోగ నోటిఫికేషన్ లేక యువత పెదదవాన పడుతుందన్నారు ఇవన్నీ పోవాలంటే ఒక్క టీడీపీకే సాధ్యమని వచ్చే ఎన్నికల్లో టిడిపి భారీ మెజార్టీతో గెలుపుపొందడం ఖాయమన్నారు ఈ కార్యక్రమంలో పార్లమెంట్ ఉపాధ్యక్షులు పుత్తా రామచంద్రయ్య సీనియర్ నాయకుడు చెంచయ్య నాయుడు, కాడే శ్రీనివాసులు నాయుడు,అసెంబ్లీ కార్యదర్శి రామ్మోహన్ నాయుడు మాజీ సర్పంచ్ రాజశేఖర్ యాదవ్ రాజేంద్రప్రసాద్,వీరభద్రుడు పలువురు పాల్గొన్నారు.

## పోస్టర్లను ఆవిష్కరించిన మంత్రి అంజాద్‌బాషా

**కడప కార్పొరేషన్, జనవరి 27, ప్రభాతవార్త:**

వైసీపీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు సీహెచ్ వినోద్‌కుమార్ ఆధ్వర్యంలో శనివారం కడపలోని మరియాపురం మైదానంలో మేము సైతం సిద్ధం పోస్టర్లను ఉప ముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్‌బాషా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సోషల్ వెల్ఫేర్ ఛైర్మన్ పులి సునీల్‌కుమార్, డిప్యూటీ మేయర్లు బండి నిత్యానందరెడ్డి, ముంతాజ్ బేగం, కార్పొరేటర్లు బాలస్వామిరెడ్డి, షఫీ, త్యాగరాజు, చల్లా రాజశేఖర్, ప్రసాద్, నగర అధ్యక్షుడు సుబ్బారెడ్డి, నగర మహిళా అధ్యక్షురాలు టీపీ వెంకట సుబ్బమ్మ, కోఆప్షన్ మెంబర్ మరియలు, వైసీపీ నాయకులు లక్ష్మీనారాయణ, కె.బాబు, చిట్టిబాబు, మహిళా నాయకులు ఎం.రత్నకుమారి, కృష్ణవేణి, శివమ్మ, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 430 మందికి వైద్య పరీక్షలు

**దువ్వూరు, జనవరి 27, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని చింతకుంట గ్రామ సచివాలయంలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో 430 మందికి వైద్య పరీక్షలు నిర్వహించినట్లు డా.సురేష్‌బాబు, రోహిణిలు తెలిపారు. వైద్య శిబిరాన్ని జిల్లా ప్రోగ్రాం అధికారి నాగశిభూషణ్‌రెడ్డి, డిప్యూటీ డీఎంహెచ్‌వో రమేష్‌బాబులు పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ మెరుగైన వైద్య సేవలు చేసేందుకు ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. 430 మందికి పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగిందన్నారు. అలాగే కంటి పరీక్షలు చేసి 26 మందికి కంటి అద్దాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో లలిత, నాగశ్రీ, కంటి సహాయకుడు చంద్రమౌళి, వైద్యసిబ్బంది రాజగోపాల్, శాంతకుమారి, సర్పంచ్ వీరారెడ్డి, కార్యదర్శి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## రా ..కదలిరా సభ విజయవంతం

**పీలేరు, జనవరి 27 ప్రభాతవార్తః**



న ా ం ా చంద్రబాబునాయుడు రాజంపేట పార్లమెంటు స్థాయి రా కదలిరా భారీ బహిరంగ సభను విజయవంతం చేసిన పీలేరు నియోజకవర్గంలోని గుర్రంకొండ, కలకడ, కేవి.పల్లె, వాల్మీకిపురం, కలికిరి, పీలేరు మండలాలకు చెందిన తెదేపా కార్యకర్తలకు నాయకులకు నల్లారి అభిమానులకు , రాజంపేట పార్లమెంటు పరిధిలోని తంభళ్లపల్లె, మదనపల్లె, పుంగనూరు, రైల్వేకోడూరు, రాజంపేట, రాయచోటికి చెందిన నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతూ నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి అన్నారు.

## ప్రతిభ కనపరిచిన విధ్యార్ధులకు ప్రశంస పత్రాలు అందజేత

**మైదుకూరు జనవరి 27, ప్రభాత వార్త :**



గణతంత్ర దినోత్సవం సందర్భంగా కడప పోలీసు గ్రౌండ్ నందు జరిగిన కవాతు (మార్చ్ పాస్ట్)లో పాల్గొని మంచి ప్రతిభకనపరిచిన మైదుకూరు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో 8వతరగతి చదువుచున్న విద్యార్థులకు జిల్లా కలెక్టర్ చేతులమీదుగా ప్రశంస పత్రాలు అందుకున్నారు. అలాగె మహేష్,సూర్యతేజ,నజీర్,అల్తాఫ్ తదితర విద్యార్థులకు కలెక్టరు విజయరామరాజు ప్రత్యేక అభినందనలు తెలుపుతూ ప్రశంస పత్రాలు అందజేయడం జరిగింది.వీరికి భారత స్కౌట్స్ అండ్ గైడ్స్ తరుపున ఆర్జెడి వెంకట క్రిష్ణారెడ్డి విధ్యార్థులకు అభినందనలు తెలుపుతూ విద్యార్థులు దేశసేవలోను,సామాజిక సేవా కార్యక్రమాలలో పాల్గోనాలన్నారు.ఈ కార్యక్రమం లో పాఠశాల పిడి వి.చంద్రావతి తదితరులు పాల్గోన్నారు.

## అంగరంగ వైభంగా మహాభారతయజ్ఞం



**రామసముద్రం, జనవరి 27 ప్రభాతవార్త :**

మండలంలోని గుంతలపేట గ్రామంలోవెలసిన ఆంజనేయస్వామి ఆలయంలో అంగరంగ వైభవంగా ప్రారంభం శ్రీ మహాభారత అభినయ నాటక ప్రదర్శనను తిలకించడానికి మూడు రాష్ట్రాల నుంచి అధికసంఖ్యలో పాల్గొన్నారు. టిటిడి ఆస్థాన హరికథ గాయకుడు చంద్రశేఖర్, టిడిడి విశ్రాంతి ఉద్యోగి టి.నారాయణ, సీనియర్ కళాకారులు, మట్లవారిపల్లె నాగప్ప, ఆవణిగోపి ఆధ్వర్యంలో ఈ నాటకాన్ని ప్రదర్శించారు. ఈ విధంగా కళాకారులు ముమ్మరంగా నాటినక వేదిక పనులను ముమ్మర ఏర్పాట్లు చేశారు. ఈకార్యక్రమానికి ద్రౌపతి పాత్రదారిని రెడ్డికుమారి, హరికథ భాగవతార్ చంద్రశేఖర్, సీనియర్ కళాకారుడు నాగప్ప, సీనియర్ టిటిడి విశ్రాంతి ఉద్యోగి నంది నాటకం అవార్డు గ్రహీత టి.నారాయణ, శకుని, ఘోటోజగట పాత్రదారి యరగోళ్ళ శ్రీనివాసయాదవ్, తిరుపతి సుబ్రమణ్యాం టీచర్ నాగరాజు, బీముడు పాత్ర దారి దుర్యోదుని పాత్ర దారి నాగప్ప, నకులుడు పాత్రదారి దొరబాబు, హోసూపు బాలక్రిష్ణ, శ్రీక్రిష్ణుడుపాత్రదారి శ్రీనివాసులు, బృహన్నల పాత్రదారులు మహిళా వణులు చెలికత్తెల నాటకం ప్రత్యేక ఆకర్షన నాటకప్రదర్శన చూడడానికి దాదాపు పదివేల మంది నాటకాన్ని తిలకించారు. నిర్వాహక కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీవారికి విశేష పూజలు

## షేక్ దాదాపీర్ సహకారంతో భక్తులకు అన్నప్రసాదం

బద్వేలురూరల్, జనవరి27(ప్రభాతవార్త ):



శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ కళ్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం ఆలయ ట్రస్ట్‌బోర్డు చైర్మన్ బాదిరెడ్డి వెంకట రామిరెడ్డి, ఈవో శివయ్యల ఆధ్వర్యంలో స్వామివారికి తెల్లవారు జామునుంచే 7 రకాల ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు షేక్‌దాదాపీర్ (ఎన్ఆర్ఐ) వారి సహకారంతో రుచికరమైన భోజనాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం ట్రస్ట్ గుడి చైర్మన్ వెంకటరామిరెడ్డి మాజీ చైర్మన్ కేవి.సుబ్బారావు, బలిజ సేవా సంఘం అధ్యక్షులు దద్దం వెంకటేశ్వర్లు, మార్కెట్‌యార్డు డైరెక్టర్ పబ్బతి చంద్రశేఖర్, పెద్ది మెన్స్ పెద్ది సుధాకర్‌లు మాట్లాడుతూ కలియుగ వైకుంఠదేవుడు అయిన వెంకటేశ్వర స్వామిని దర్శించుకునేందుకు విచ్చేసిన భక్తులకు ఒక్కరోజు అన్న ప్రసాదాన్ని షేక్ దాదాపీర్ ఏర్పాటుచేయడం అభినందనీయమన్నారు. అనంతరం ఆలయ చైర్మన్ వెంకటరామిరెడ్డి శ్రీవారి సన్నిధిలో దాదాపీర్ కుటుంబ సభ్యులకు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పబ్బతి సత్యనారాయణ, సుంకు రామక్రిష్ణ, చిన్నిబోయిన నరసింహ, ఆడిటర్ సిరిగిరి వెంకటేష్, గోగుల వెంకటేష్, శివకుమార్‌రాజు, ఆలయ సిబ్బందితో పాటు పాటు పలువురు భక్తులు పాల్గొన్నారు.

# వైఎస్సార్ ఆసరా మహిళా సంఘాలకు భరోసా

## ఎమ్మెల్యే రఘురామిరెడ్డి

బ్రహ్మంగారిమఠం, జనవరి27(ప్రభాతవార్త ):



రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం వైఎస్సార్ ఆసరాతో మహిళా సంఘాలకు భరోసా కల్పిస్తుందని ఎమ్మెల్యే రఘురామిరెడ్డి పేర్కొన్నారు. శనివారం శ్రీ యోగి వేమారెడ్డి అన్నదాన సత్రంలో మహిళా సంఘాల సభ్యులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డి నాలుగున్నర సంవత్సరాల కాలంలో ఇచ్చిన హామీలు 99శాతం అమలు చేశారని ఈ ప్రభుత్వంలో మహిళా సంఘాల కొరకు వైఎస్సార్ చేయూత, సునా్న వడ్డీ, ఆసరాలాం టి మహత్తరమైన కార్యక్రమాలతో మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. గతంలో టీడీపీ హయాంలో మహిళలకు ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి నెరవేర్చలేదని అసెంబ్లీ సాక్షిగా వారి నాయకులు మాట్లాడిన ఆడియోలను మహిళ సంఘాలకు వినిపించారు. జగన్ ప్రభుత్వం ద్వారా లబ్ది పొందిన వారు మాత్రమే ఓటేస్తే చాలని చెప్పిన మాట నిలబెట్టుకునే ఏకైక ముఖ్యమంత్రి జగన్ తప్ప దేశంలో మరెవరూ లేరన్నారు. ఈ కార్యక్రమం లో జడ్పీటీసీ రామగోవిందరెడ్డి, ఎంపీపీ వీరనారాయణరెడ్డి, ఎంపీడీవో వెంగము నిరెడ్డి, ఏపీఎం ప్రకాష్‌రావు, వెలుగు సీసీ బాస్కర్, మహిళా సంఘాల మహిళలు అధికారులు, వైసీపీ కార్యకర్తలు

# శ్రీ నరసింహా స్వామికి పూజలు

గోపవరం,జనవరి,27 ప్రభాతవార్త;



మండలంలోని వల్లెరవారిపల్లెకు సమీపంలో వెలసిన శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారికి పుష్య మాసం మూడవ శనివారం భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజాభిషేకాలను నిర్వహించారు. పలు రకాలైన పూల మాలలతో చేసిన స్వామికి ప్రత్యేక అలంకరణను చేసారు.భక్తులు కన్నుల పండుగగా స్వామిని దర్శించుకొన్నారు.ఆలయ పూజారి పెంచలయ్య అందించే ఉత్తమ సేవల పట్ల ప్రజలు ఆనందోత్సాహాలను వ్యక్తం చేసారు.స్వామి కార్యక్రమం వీడియో ద్వారా సుదూర ప్రాంతాలకు ప్రసారం అయింది. అనంతరం భక్తులకు తీర్ధ ప్రసాదాలను పంపిణీ చేసారు.దాతల ఆర్థిక సహకారంతో ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం జరిగింది,గ్రహ దోషాలకు గురైన వారికోసం ప్రత్యేక పూజలను నిర్వహించారు.

# టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబును కలిసిన యువ నాయకులు చంద్రశేఖర్

కలికిరి, జనవరి 27, ప్రభాతవార్త,



పీలేరులో శనివారం జరిగిన రా.. కదలిరా కార్యక్రమానికి తెదేపా అధ్యక్షుడు చంద్రబాబునాయుడును రాజంపేట పార్లమెంటు ఉపాధ్యక్షుడు వాసనూరి చంద్రశేఖర్ కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్చం ఇచ్చి సభకు స్వాగతం పలికారు. వాసనూరి చంద్రశేఖర్ పీలేరు నియోజకవర్గం తెదేపా అభ్యర్థి నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి ముఖ్య అను చరుడు. రాజంపేట పార్లమెంటు పరిధిలో చంద్రశేఖర్ ప్రతినిత్యం పర్యటిస్తూ తెదేపా శ్రేణులను అప్రమత్తం చేస్తూ జరగనున్న ఎన్నికల్లో పీలేరు నియోజకవర్గం తెదేపా అభ్యర్థి నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి గెలుపు కోసం కృషి చేస్తున్నారు. రాజంపేట పార్లమెంటు పరిధిలోని అన్ని నియోజకవర్గాల అభ్యర్థులను గెలిపించాలనే పట్టుదలతో పని చేస్తున్నారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడును కలవడం ఎంతో సంతోషంగా ఉందని జరగబోయే ఎన్నికల్లో తెదేపా గెలుపు కోసం అహర్నిశలు కృషి చేస్తానన్నారు.

# మోదీ, జగన్, బాబు రాయలసీమ ద్రోహులు

## – డా.నర్రెడ్డి తులసిరెడ్డి

కడప వైద్యవిభాగం, జనవరి 27, ప్రభాతవార్త:



మోదీ, జగన్, చంద్రబాబులు రాయలసీమకు తీరని ద్రోహం చేశారని కాంగ్రెస్ రాష్ట్ర మీడియా ఛైర్మన్ డా.నర్రెడ్డి తులసిరెడ్డి శనివారం కడప జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో విరుచుకుపడ్డారు. రాయలసీమకు బీజేపీ శనిగ్రహంలా, వైకాపా, టీడీపీలు రాహు కేతువులుగా దాపురించాయని ధ్వజమెత్తారు. వీరి పరిపాలనలో రాయలసీమకు నవమోసాలు జరిగాయన్నారు. సంజీవిని లాంటి ప్రత్యేక హోదా అమలు కాలేదు, రాయలసీమకు ఉత్తరాంధ్రకు బుందేల్ఖండ్ తరహా అభివృద్ధి ఎప్యాకేజీ అమలు కాలేదు. కడప జిల్లాలో స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఉక్కు కర్మాగారం ఏర్పాటు కాలేదు. దుగరాజపట్నం కొత్త ఓడరేవు ఊసే లేదు. శ్రీకాళహస్తి దగ్గర కాంగ్రెస్ పాలనలో ప్రారంభించిన మన్నవరం విద్యుత్తు పరికరాల కర్మాగారం మూతపడింది.రాయలసీమ సమగ్రాభివృద్ధి కోసం 2007-08లో కేంద్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేసి పనులు ప్రారంభించిన కడప – రాయచోటి, మదనపల్లె-బెంగళూరు నూతన రైల్వే బ్రాడ్ గేజ్ లైన్ పనులు నిలిచిపోయాయి. ఇలా రాయలసీమకు తీరని ద్రోహం చేసిన పై మూడు పార్టీలను ఓడించి కాంగ్రెస్‌ను గెలిపిస్తేనే రాయలసీమ అభివృద్ధి చెందుతుందని తులసిరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో విష్ణుప్రీతంరెడ్డి, పీసీసీ ఉపాధ్యక్షులు నజీర్ అహ్మద్, పీసీసీ రాష్ట్ర కార్యదర్శి చీకటి చార్లెస్, పీసీసీ మహిళా ఉపాధ్యక్షురాలు శ్యామలమ్మ, పీసీసీ మాజీ ఉపాధ్యక్షురాలు సుజాతరెడ్డి, జాతీయ విద్యార్థి యూనియన్ ఉపాధ్యక్షులు ధ్రువకుమార్‌రెడ్డి, రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు మల్లెం విజయభాస్కర్, ప్రొద్దుటూరు అసెంబ్లీ కోఆర్డినేటర్ సుబ్రమణ్యం శర్మ, డీసీసీ ఉపాధ్యక్షులు ప్రసాద్‌గౌడ్, బీసీ జిల్లా అధ్యక్షులు చిన్న కుళ్లాయప్ప, జిల్లా ప్రధాన కార్యదర్శి జానకి రామ్, నాగరత్న పాల్గొన్నారు.

# భారీ కాన్వాయ్‌తో టీడీపీ శ్రేణులు



సంబేపల్లె, జనవరి 27, ప్రభాతవార్త:

టీడీపీ జాతీయ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పీలేరులో శనివారం నిర్వహించిన రా.. కదలిరా కార్యక్రమానికి టీడీపీ శ్రేణులు భారీగా తరలి వెళ్లాయి. టీడీపీ నాయకుడు మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి సంబేపల్లిలో కార్యకర్తలకు, నాయకులకు టిఫిన్ ఏర్పాటు చేశారు. అనంతరం నియోజకవర్గ వ్యాప్తంగా రాముడు ఆధ్వర్యంలో భారీ కాన్వాయ్‌తో పీలేరులోని సభా ప్రాంగణానికి చేరుకున్నారు. మధ్యాహ్నం భోజన వసతిని ఏర్పాటు చేశారు. మాజీ ఎమ్మెల్యే రమేష్‌కుమార్‌రెడ్డి, మాజీ జడ్పీఛైర్మన్ టీడీపీ నాయకులు బాలసుబ్రమణ్యం, టీటీడీ బోర్డు మాజీ మెంబర్ ప్రసాద్ బాబులు భారీ కాన్వాయ్‌తో కార్యకర్తలు, నాయకులతో రా కదలిరా కార్యక్రమానికి వెళ్లారు. గట్టుపల్లి సమీపంలోని గంగా హోటల్ వద్ద రమేష్‌కుమార్‌రెడ్డి కార్యకర్తలకు, నాయకులకు టిఫిన్ ఏర్పాటు చేశారు. శతమానం భవతి కల్యాణ మండపంలో మధ్యాహ్నం భోజనాలను ఏర్పాటు చేశారు. రాయచోటి నియోజకవర్గం వ్యాప్తంగా టీడీపీ నాయకులు, కార్యకర్తలు విశేషంగా పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

# 50 కుటుంబాలు టీడీపీలో చేరిక

దువ్వూరు, జనవరి 27, ప్రభాతవార్త:



మండల పరిధిలోని రామాపురం గ్రామంలో గుర్రం రఘునాథనాయుడు, సుధాకర్ నాయుడు, సురేష్ వారి అనుచర వర్గానికి చెందిన 50 కుటుంబాలు శనివారం తెదేపాలో చేరారు. మండల తెదేపా ఇన్‌ఛార్జి పుట్టా సుధాకర్ యాదవ్, ప్రొద్దుటూరు టీడీపీ నాయకుడు సురేష్‌నాయుడు ఆధ్వర్యంలో వీరికి తెదేపా కండువాలు వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రామాపురం ఒకప్పుడు పూర్తిగా తెదేపాకే అనుకూలంగా ఉండేదని గతంలో 2 సార్లు రామాపురం గ్రామ ప్రజలు తన గెలుపు కోసం కృషి చేశారన్నారు. సొంత గూటికి చేరడంతో వారికి సహాయం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ వెంకటరమణారెడ్డి, ప్రభాకర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెలుతా

## వైకాపా నియోజకవర్గ ఇన్‌చార్జ్ నిస్సార్‌అహ్మద్

మదనపల్లె, జనవరి 27 ప్రభాతవార్త :



ప్రభుత్వం చేపడుతున్న ప్రజాసంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెలుతానని వైకాపా నియోజకవర్గ ఇన్‌చార్జ్ నిస్సార్‌అహ్మద్ తెలిపారు. శనివారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రెండు రోజుల క్రితం మిషన్‌కాంపౌండులో రాజంపేట ఎంపి మిథున్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన నియోకవర్గ స్థాయి సమావేశం విజయవంతం కావడం అభినందనీయమన్నారు. తాను నియోజకవర్గమంతా పర్యటిస్తానన్నారు. మండలాల వారీగా, గ్రామాల వారీగా అందరిని కలుపుకొని సమన్వయంతో ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి పార్టీని బలోపేతం చేస్తానన్నారు. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపి మిథున్‌రెడ్డిల సూచనలతో ప్రచార కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. వచ్చే ఎన్నికల్లో వైకాపాను ఆదరించి తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే నియోజక వర్గాన్ని అభివృద్ధిలో ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామన్నారు. ముఖ్యంగా రైతుల సమస్యలు ప్రజసమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తానన్నారు. మాజీ ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీ, మున్సిపల్ ఛైర్మెన్,వైస్‌ఛైర్మెన్‌లు, జడ్పిటిసి, ఎంపిపిలు,ఎంపిటిసిలు,సర్పంచ్‌లతోకలసి ప్రచారం నిర్వహిస్తానన్నారు.

# ఖాజీపేటలో టీడీపీ ఇంటింటి ఓటర్ల పరిశీలన

ఖాజీపేట,జనవరి 27,ప్రభాతవార్త:



తెదేపా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా ఓటర్ల పరిశీలన కోసం టెలిగ్రామ్ బాట్ కార్యక్రమం నిర్వహిస్తుంది. ఇందులో భాగంగా శనివారం ఖాజీపేటలో టీడీపీ మాజీ రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి సిద్దారం కదీరుల్లా అధ్యక్షతను ఇంటింటికీ వెళ్లి ఓటర్ల పరిశీలన చేశారు. పట్టణంలోని ఒకటి నుండి ఎనిమిది పోలాంగ్ బూత్‌ల ఇన్ ఛార్జిలు టెలిగ్రామ్ బాట్ కార్యక్రమంలో పాల్గొని ఓటర్ల జాబితా పరిశీలించారు.కార్యక్రమంలో టీడీపీ క్లస్టర్ ఇన్ ఛార్జి వీరయ్య,పోలింగ్ బూత్ ఇన్చార్జిలు హబీబ్,జప్పార్,జలీల్,కేక్ బ్రదర్స్ తదితరులు పాల్గొన్నారు.

# టిడిపిలో చేరిన మినీ లారీ ఓనర్లు, వర్కర్లు

మైదుకూరు జనవరి 27, ప్రభాత వార్త :



మైదుకూరులో మినీ లారీ ఓనర్లు, వర్కర్లు శనివారం టిడిపి ఇన్చార్జి పుట్టాసుధాకర్ యాదవ్ సమక్షంలో టిడిపి పార్టీలోచేరారు. ఈ సందర్భంగా సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ ఏలాంటి లాభాపేక్ష ఆశించకుండా,పదవులు ఆశించకుండా టిడిపి పార్టీలో చేరడం చాలా సంతోషంగా ఉందన్నారు.రేపు రాబోయేది టిడిపి ప్రభుత్వమేననిమా ప్రభుత్వంలో అన్నిరంగాల వారికి అనుగుణంగా నడుచుకుంటామని కాబట్టి కార్యకర్తలు కష్టపడి నన్ను ఏమ్మెల్యే గా గెలిపంచుకుంటె మీమ్ములను ఏప్పటికి మరిచిపోనని కోరారు.పార్టీలో చేరిన వారిలో మినీ లారీ అసోసియోషన్ ప్రసిడెంటు గంగుల వెంకటపతి వారి అనుచర వర్గం. కార్యక్రమంలో ప్రొద్దుటూరు మాజీ ఏమ్మెల్యె నంద్యాల వరదరాజుల రెడ్డి,పి.వి,సి. మూర్తి, మైదుకూరు జనసేనపార్టీ ఇంచార్జీ పందిటి మాల్సోత్ర,దువ్వూరు మండల అధ్యక్షులు బోరెడ్డి రమణారెడ్డి,చాపాడు మండల అధ్యక్షులు అన్నారం సుధాకర్ రెడ్డి, పట్టణఅధ్యక్షులు దాసరి బాబు,ధనపాల జగన్, కటారి క్రిష్ణ,బి.పి.సుధాకర్ రెడ్డి, బియన్.శ్రీనివాసులు(లాయరు) బియన్.శ్రీనివాసులు (మాజీ మార్కెట్ యార్డుచైర్మెన్) ధనపాల రవి,చీలుంగారి క్రిష్ణమూర్తి,పాలమాబు,ఆకుల క్రిష్ణయ్య తదితర టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గోన్నారు.

# అన్నదానం కొనసాగిస్తున్న చల్లా రాజగోపాల్ యాదవ్

ప్రొద్దుటూరు, జనవరి 27, ప్రభాతవార్త:



రాష్ట్ర బిసి నాయకులు, ప్రొద్దుటూరు శ్రీ కృష్ణాలయం చైర్మెన్, జిల్లా షూటింగ్ బాల్ కమిటి చైర్మెన్ చల్లా రాజగోపాల్ యాదవ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం కొనసాగిస్తున్నారు. అందులో భాగంగా శనివారం మైదుకూరు రోడ్డులోని అన్వర్ హాల్ ఎదురుగా ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సంధర్భంగా స్థానిక మైదుకూరు రోడ్డులోని అన్వర్ ధియోటర్ వద్ద శనివారం దాదాపు 800మందికి అన్నదానం నిర్వహించారు. ఈ సంధర్భంగా చల్లా రాజగోపాల్ మాట్లాడుతూ ధనం ఎంత సంపాదించిన ప్రజలలో గుర్తింపు రాదని, సేవా కార్యక్రమాలు నిర్వహిస్తేనే ప్రజలు మనల్ని గుర్తించుకకుంటారని వివరించారు. గత రెండు సంవత్సరాలుగా తాను ప్రతి శనివారం, పౌర్ణమి రోజు అన్నదానం నిర్వహిస్తూ ప్రొద్దుటూరు పట్టణానికి వివిధ రకాల పనుల నిమిత్తం వచ్చే పేదవారికి సమయానికి ఆహారం అందిస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో చల్లా రవిశంకర్‌యాదవ్, ఎల్ఐసీ ఏజెంట్ రామయ్యయాదవ్, శనివారపు సుబ్బరాయుడు, జయచంద్రయాదవ్, నేలటూరు దస్తగిరి, సీతంపల్లి రమణ, శివప్రసాద్, నల్లం రవిశంకర్, ఏసునాధరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిభ కనబరిచిన శ్రీసాయి ఇంజనీరింగ్ కళాశాలలో గూగుల్ డెవలప్‌మెంట్ స్టూడెంట్స్ క్లబ్ విద్యార్థులు



రాయచోటి, జనవరి 27, ప్రభాత వార్త :

అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి శ్రీసాయి ఇంజనీరిం గ్ కళాశాలలో శనివారం టైర్-1 పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన గూ గుల్ డెవలపర్స్ స్టూడెంట్స్ క్లబ్ సభ్యులైన విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా శ్రీసాయి విద్యా సంస్థల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం. సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రపంచంలోని ప్రతి రంగం గ్లోబలైజేషన్ వైపు అడుగులేస్తున్నదని, కావున టెక్నికల్ విద్యను అభ్యసించే విద్యార్థులు గూగుల్ డెవలపర్స్ క్లబ్ సహకారంతో వివిధ ప్లాట్‌ఫార్మ్‌ల యందు నైపుణ్యతను పెంచుకోవాలని సూచించారు. ఈ గూగుల్ డెవలపర్స్ స్టూడెంట్స్ క్లబ్ 110 దేశాలలో వివిధ యూనివర్శిటీలలో స్థాపించబడి మిషన్ లెర్నింగ్, ఆండ్రాయిడ్, గూగుల్ క్లౌడ్, హ్యాక్థాన్స్ వంటి అంశాలపై అవగాహన కల్పించడం వలన విద్యార్థినీ, విద్యార్థులు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపరుచుకోవచ్చునని అభిప్రాయపడ్డారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం గూగుల్ సంస్థ పంపిణీ చేసిన స్వాగ్ కిట్‌ను విద్యార్థులకు బహుకరించారు.కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి. బాలాజీ, జడిఎస్ఇ ఫ్యాకల్టీ అడ్వైజర్ రాధాకృష్ణ, ట్రెనింగ్ అండ్ ప్రెస్‌మీట్ అధికారి కె. ఇంతియాజ్, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# క్రీడాకారులకు పెద్దపీట వేస్తున్న రామిరెడ్డి ధ్వజారెడ్డి

రైల్వేకోడూరు రూరల్, జనవరి 27 ప్రభాతవార్త



రైల్వేకోడూరు మండలంలోని తిమ్మిశెట్టిపల్లె, కండ్రిక, వెంకటరెడ్డిపల్లె, గురుమూర్తిపల్లె గ్రామాల్లోని క్రీడాకారులకు వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి 15 వేల నగదు, ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. శనివారం మండల అభివృద్ధి కార్యాలయంలో క్రీడాకారులకు బహుమతులను, మెమెంటోలను అందజేశారు. ఈ సందర్భంగా ధ్వజారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా క్రీడాకారులందరికి ప్రోత్సాహకంగా వారి అవసరాల నిమిత్తం క్రికెట్ కిట్‌లను, క్రీడా సామగ్రిని అందజేస్తున్నట్లు ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని స్ఫూర్తిగా తీసుకుని గ్రామీణ ప్రాంతాల్లో క్రీడా నైపుణ్యం కలిగినవారికి తనవంతు సహకారం అందజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు, నాయిని హరిక్రిష్ణారెడ్డి, ఆనాల కవితాచెంగల్‌రెడ్డి, కొప్పల శంకరయ్య, వైఎస్ కరిముల్లా, చంద్రశేఖర్, గోపి, దొమ్మరాజు సుబ్రమణ్యం రాజు, రమణారెడ్డి, రాజారెడ్డి, శ్రీనివాసులరెడ్డి, క్రిష్ణారెడ్డిలు పాల్గొన్నారు.

# పీలేరు రా.. కదలిరా సభలో యాలక్కి గజమాలే హైలెట్

బి.కొత్తకోట, జనవరి 27, ప్రభాతవార్త:



పీలేరులో శనివారం జరిగిన తెదేపా పిలుస్తోంది రా.. కదలిరా కార్యక్రమంలో జాతీయ తెదేపా అధ్యక్షుడు నారా చంద్రబాబునా యుడుకు తంబళ్లపల్లె తెదేపా నియోజకవర్గ నాయకుడు దాసిరిపల్లి జయచం ద్రారెడ్డి సుమారు లక్షన్నరతో ప్రత్యేకంగా తయారు చేసిన యాలక్కి (యాలకుల) గజమాలతో సభకే హైలెట్‌గా నిలిచింది. ఈ గజమాలను జయచంద్రారెడ్డి చంద్రబాబునాయుడు మెడలో అలంకరించగానే జయచంద్రారెడ్డి నాయకత్వం వర్దిల్లాలి నినాదాలతో సభలోని కార్యకర్తలు హోరెత్తించారు. రాజకీయ నాయకులకు తరచుగా పలు రకాల పూల హారాలు, కరెన్సీ దండలు వేయడం పరిపాటే. అయితే పీలేరు బహిరంగ సభలో జయచంద్రారెడ్డి ప్రత్యేకంగా తయారు చేయించిన యాలక్కి గజమాలను స్టేజ్ పైన గల రాజకీయ నాయకులు, ప్రముఖులు ఒకింత ఆశ్చర్యం వ్యక్తం చేసి ఔరా అంటూ ముక్కున వేలేసుకున్నారు. తంబళ్లపల్లె నియోజకవర్గానికి చెందిన వందలాది మంది జయచంద్ర యువ కార్యకర్తలకు బోజన వసతి, వారి సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి సారించడంతో పాటు బహిరంగ సభలో జయచంద్రారెడ్డి టీ షర్టులతో సేవా కార్యక్రమాలతో ప్రధాన ఆకర్శణగా నిలిచారు.

# కృషి విజ్ఞాన కేంద్రం ఒనిపెంటలో మిలెట్ మేళా నిర్వహణ

మైదుకూరు రూరల్,జనవరి 27,ప్రభాతవార్త:

కడప జిల్లా మైదుకూరు మండలంలోని కృషి విజ్ఞాన కేంద్రం ఒనిపెంటలో అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరం-2023 సంధర్భంగా మిలెట్ మేళా నిర్వహించారు ఇందులో భాగంగా దీని ముఖ్య ఉద్దేశం చిరుధాన్యాల ఉత్పత్తి మరియు దిగుబడి పెంచాలని విలువ ఆధిరిత పదార్థాలు తయారు చేయడం ద్వారా ఆరోగ్యం, రైతు ఆర్థిక స్థితిగతులను పెంపొందించడానికి ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కరుణశ్రీ విస్తరణ సంచాలకులు డాక్టర్ వైయస్ఆర్ హెచ్ యు వి ఆర్ గూడెం వారు రైతులను ఉద్దేశించి చిరుధాన్యాలని మన ఆహారంలో భాగం చేసుకోవాలి.ఇతర దేశాలకు కూడా చిరుధాన్యాలను సరఫరా చేయాలని తెలిపారు.విజయ విహారి మాట్లాడుతూ కడప జిల్లాకు అనువైన చిరుధాన్యాల విత్తన రకాలని అందించేందుకు కె వి కె కృషి చేయాలన్నారు.గ్రామాల్లో చిరుధాన్యాల ప్రాసెసింగ్ కి సంబంధించిన యూనిట్లను ఏర్పాటు చేయుటకు సబ్సిడీతో కూడిన రుణాలను అందించడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. మైఖేల్ రాజీవ్ మాట్లాడుతూ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా జొన్నలను కనీస మద్దతు ధర క్యాటగిరిలోకి చేర్చడం ద్వారా రైతులకు చిరుధాన్యాల సాగుకు ప్రోత్సాహాన్ని అందిస్తున్నారని తద్వారా రైతులు ఎఫ్ పి ఓ ఎస్,ఎస్ హెచ్ జి ఎస్,అవకాశాన్ని వినియోగించుకొని ఉత్పత్తులను తయారు చేసి లాభాలు పొందాలన్నారు.కడప రామకృష్ణ మాట్లాడుతూ ప్రతి ఒక్కరై రోజువారి ఆహారంలో ఒకటైన చిరుధాన్యాల ఉత్పత్తిని చేర్చుకోవాలని అలాగే చిన్న తరహా వ్యాపారాలు చిరుధాన్యాల ఉత్పత్తులను మార్కెటింగ్ చేయడానికి తమను సంప్రదించాలన్నారు.



డాక్టర్ బాలకృష్ణ సీనియర్ శాస్త్రవేత్త, అధిపతి కెవికె ఒనిపెంట మాట్లాడుతూ ఈ తరం పిల్లలు జంక్ ఫుడ్ కాకుండా చిరుధాన్యాల చిరుతిండ్లను తింటే మంచిదని చెప్పారు. కార్యమ్రంలో కాశినాయన వ్యవసాయ అధికారి ప్రవీణ్,మైకుర్ వ్యవసాయ అధికారి పి.ప్రసన్న,ఆంధ్రప్రదేశ్ పౌరసరఫాల శాఖ వారు కొరలు క్వింటా రూ 7000 గా నిర్ధారించినట్లు,ఈ అవకాశాన్ని రైతు సోదరులు వినియోగించుకోవాలని కోరారు.చిరుధాన్యాలకు విలువను జోడించడంపై డాక్టర్ కె.స్వరాజ్య లక్ష్మి,రైతులను ఉద్దేశించి ప్రసంగించారు. చిరుధాన్యాలపై వచ్చే ఆదాయాన్ని పెంచుకునే మార్గాలపై డాక్టర్ ఎస్.ప్రశాంతి,వివరించారు.మన అనంతరం చురుధాన్యాల ఉత్పత్తులైన వంటలను తయారు చేసి గెలుపొందిన వారికి బహుమతులను అందించడం జరిగింది ఇందులో 256 మంది పాల్గొన్నారు.మన ఆహారంలో చిరుధాన్యాల ప్రాముఖ్యత పైన కెవికె వారు బుక్ లెట్ ను ఆవిష్కరించి వాటికి సంబంధించిన జ్ఞాపికలను అతిధులకు ఇచ్చారు.కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకుడు బి.పి ప్రతాప్ రెడ్డి,రాజమోహన్ రెడ్డి,సి. రామకృష్ణ,కొండారెడ్డి,గంగయ్య,లింగారెడ్డి,డాక్టర్ విద్యారాణి,డాక్టర్ ఎస్ ఫిరోజ్, డాక్టర్ లావణ్య,కెవికె శాస్త్రవేత్తలు మరియు రైతులు పాల్గొన్నారు.

# చంద్రబాబు నాయకత్వాన్ని ప్రతి ఒక్కరు బలపరచాలి

## తెదేపా జాతీయనేత నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి

పీలేరు, జనవరి 27 ప్రభాతవార్త



రాజంపేట పార్లమెంటు పరిధిలోని 7 నియోజకవర్గాల ప్రజలు చంద్రబాబు నాయకత్వాన్ని బలపరచాలని తెదేపా జాతీయనేత నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి కోరారు. మండలంలోని వైసీపీ నాయకుల కబంధహస్తాల నుంచి 700 ఎకరాల ప్రభుత్వభూమి సుమారు 1000 కోట్లు రూపాయలు విలువచేసే భూమిని కాపాడినందుకు పీలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి చంద్రబాబునాయుడు ప్రశంసించారు. గతంలో నేను ఎన్నోసార్లు పీలేరు వచ్చానని అయితే ఇంత భారీఎత్తున వచ్చిన జనాలను నేను చూడలేదని ఆయన కషితో ఆయన పట్టుదలతో ఉమ్మడి జిల్లాల నుంచి కూడా సుమారు ఒకటిన్నరలక్షల మందిని స్వతహాగా రప్పించిన ఘనత ఆయనకే దక్కిందని చంద్రబాబునాయుడు సభాముఖంగా తెలిపారు. అనంతరం కిశోర్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ తెదేపా పై ఈప్రాంత ప్రజలకు ఉన్న అభిమానానికి జనసేన నాయకులకు అక్కాచెల్లెళ్లకు అన్నదమ్ములకు తెదేపా అభిమానులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటున్నానని ఆయన తెలిపారు. వైఎస్సార్ పార్టీ నాయకులు పీలేరు నియోజకవర్గంలో భూదందాలు, శ్యాండ్, ల్యాండ్, భూ ఆక్రమణలుకు అడ్డగా మారిందని వాటిని మాప్రభుత్వం వచ్చిన వెంటనే తిరిగి రాబడతామన్నారు. అలాగే పీలేరు , వాల్మీకిపురం మార్గమద్యంలో కంపెనీలు ఏర్పాటుచేసుకోవాలన్నారు. కాబట్టి మనమందరం ఒకతాటిపై వచ్చి తెదేపాను బలపరచాలన్నారు. కలకడ, కేవి.పల్లె,కలికిరి మద్య ఝరికోన ప్రాజెక్టు అసంపూర్తిగా ఉంది కావున మనమందరం తెదేపాను బలపరిస్తే ఝరికోన ప్రాజెక్టును పూర్తిచేసి మనకు నీటిని అందిస్తారన్నారు. మీరందరూ నాకు 2019 నుంచి సహకరిస్తున్నారు. అలాగే ఇప్పుడు కూడా సహకరించి తెదేపాను గెలిపించుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో ఏడు నియోజకవర్గాల తెదేపా, జనసేన నాయకులు, కార్యకర్తలు ఇన్‌చార్జిలు పాల్గొని అత్యధిక సంఖ్యలో ప్రజలను తీసుకువచ్చి సభను విజయవంతం చేశారన్నారు. ఈకార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి కార్యకర్తకు కతజ్ఞతలు తెలియజేశారు.

# రా...కదలిరా... చంద్రబాబు సభకు రాయచోటి నుంచి పోటాపోటీగా తెలుగు తమ్ముళ్ల తరలింపు

రాయచోటి, జనవరి 27, ప్రభాత వార్త :

రాయచోటి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ టికెట్ ఆశిస్తున్న నాయకులు పోటా పోటీగా కార్యకర్తలను శనివారం పీలేరులో జరిగిన రా...కదలిరా... మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు బహిరంగ సభకు తరలించారు. రాయచోటి నియోజకవర్గం ఇన్‌చార్జి ఆర్. రమేష్‌కుమార్‌రెడ్డి తనదైన శైలిలో తన అనుచరులతో రాయచోటి నుంచి అన్ని వాహనాలు ఒకేసారి జెండాలు, బ్యానర్లతో తరలించారు. సంబేపల్లి మండలం గుట్టపల్లి వద్ద అల్పాహారం ఏర్పాటు చేశారు. అలాగే నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకుడు మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి భారీ ఎత్తున వాహనాలు ఏర్పాటు చేసి కార్యకర్తలను సంబేపల్లిలో భోజనాలు ఏర్పాటు చేసి కార్యకర్తలకు ఏర్పాటు చేశారు. ఒకేసారి అన్ని వాహనాలతో పీలేరు సమావేశానికి వెళ్లారు. అలాగే మాజీ ఎమ్మెల్యే గడికోట ద్వారకనాథరెడ్డి తన అనుచరులతో వెళ్లారు. రాజంపేట పార్లమెంట్ అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యం, ఆయన సోదరుడు సుగవాసి ప్రసాద్‌బాబులు తన అనుచరులతో ప్రత్యేక వాహహనాలు ఏర్పాటు చేసి పీలేరు సమావేశానికి తరలి వెళ్లారు. రాయచోటి నుంచి పీలేరు వరకు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు కూడా పోటపోటీ ఏర్పాటు చేశారు. సుగవాసి సుబ్రమణ్యం ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను గుర్తు తెలియని వ్యక్తులు దారి పొడవునా చింపి వేశారు. దీంతో బాలసుబ్రమణ్యం అనుచరులు ఆగ్రహావేశాలు వ్యక్తం చేస్తూ వెళ్లారు.

# పీలేరు బహిరంగ సభకు తరలివెళ్ళిన వీరబల్లి టిడిపి శ్రేణులు



వీరబల్లి, జనవరి 27, ప్రభాత వార్త :

రాజంపేట పార్లమెంటుకు సంబంధించి పీలేరులో జరిగిన తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు రా కదలిరా బహిరంగ సభకు వీరబల్లి మండలం నుంచి పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్‌మోహన్‌రాజు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు. మండల టిడిపి అధ్యక్షులు ఎం. భానుగోపాల్‌రాజు అన్ని గ్రామాల నుంచి పార్టీ శ్రేణులు తరలివెళ్ళేందుకు తగిన ఏర్పాట్లను పర్యవేక్షించారు. వీరబల్లి మండలం నుంచి బస్సు, వివిధ వాహానాలలో వేలాదిగా తరలి వెళ్లారు. ఈ బహిరంగ సభకు హాజరై విజయవంతం చేసిన పార్టీ శ్రేణులు, అందరికీ ఆయన ధన్యవాదాలు తెలియజేశారు.

# టిడిపి ప్రభుత్వం మాత్రమే బీసీలకు న్యాయం చేస్తుంది

ప్రొద్దుటూరు అర్బన్, జనవరి 27, ప్రభాతవార్త:




తెలుగుదేశం ప్రభుత్వం మాత్రమే బీసీలకు న్యాయం చేసిందని టిడిపి ఇంచార్జ్ డాక్టర్ జీవి ప్రవీణ్‌కుమార్ రెడ్డి తెలిపారు. శనివారం నియోజికవర్గ స్థాయిలో జయహో బీసీ కార్యక్రమం ఆయన అధ్యక్షతన స్థానిక పద్మశాలీ కళ్యాణమండపంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో బీసీలకు అధికారం ఇచ్చింది, బీసీలకు న్యాయం చేసింది తెలుగుదేశం ప్రభుత్వమే అన్నారు. రాష్ట్రంలో అరాచక పాలన సాగుతుందని, బీసీలకు అన్ని రకాలుగా అనగదొక్కాలని ఈ కక్ష పూరిత జగన్ ప్రభుత్వం కంకణం కట్టుకున్నదని విమర్శించారు. రాష్ట్రంలో జగన్ పాలన, ప్రొద్దుటూరులో ఎమ్మెల్యే రాచమల్లు పాలన బీసీలకు అన్యాయం జరిగేలానే ఉన్నది తప్ప ఒక బీసీ కూడ అభివృద్ధి చెందిన దాఖలాలు లేవన్నారు. ప్రొద్దుటూరులో జరుగుతున్న అన్యాయాలను ప్రశ్నించినందుకు బీసీ నేత నందం సుబ్బయ్యని హత్య చేశారని, అలాగే మున్సిపల్ చైర్‌పర్సన్‌గా ఉన్న బీసీ మహిళకు కేవలం పేరుకు మాత్రమే చైర్‌పర్సన్‌గా చేసి, పాలన మొత్తం ఎమ్మెల్యే కనుసన్నల్లో సాగిసున్న వైనం మన ప్రొద్దుటూరులో మరియు రాష్ట్రంలో గెలిపించుకొని రాజ్యాధికారం బీసీల చేతుల్లోకి మరలా వచ్చేలా చేసుకోవాలని పిలుపునిచ్చారు. బీసీలకు రాజ్యాధికారం అందేలా, బీసీలు ఎన్నుకోవడిన సీట్లలో వారిచే పరిపాలన సాగేలా చేస్తానని వారి అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, బీసీ ప్రజలు పాల్గొన్నారు.

# రా... కదలిరా సభ జోష్ నింపింది : పంతగాని

రైల్వేకోడూరు రూరల్, జనవరి 27 ప్రభాతవార్త



జాతీయ తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు అధ్యక్షతన పీలేరులో జరిగిన రా.. కదలిరా కార్యక్రమానికి ప్రజలు నీరాజనాలు పట్టారని రైల్వేకోడూరు తెలుగుదేశంపార్టీ నాయకులు పంతగాని నరసింహప్రసాద్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో సైకో పాలన పోయి సైకిల్ రానున్నదని అందుకు నిదర్శనమే అన్నమయ్య జిల్లాలో జరిగిన రా.. కదలిరా కార్యక్రమమని అన్నారు. ముఖ్యంగా రాష్ట్రంలో తెలుగుదేశం, జనసేన ఇరుపార్టీలు కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతున్నా యని పంతగాని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. వీరివెంట బొక్కసం సునీల్, చంద్రయ్య, అమర్, కస్తూరి దినేష్, చిగురుపాటి శంకర, మందపాటి శంకరయ్య, హరి తదితరులు పాల్గొన్నారు.